అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :34 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ గురువారం- 06 - నవంబర్- 2025

## కూటమి ప్రభుత్వంలోనే రైతుకు న్యాయం

ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

రైతులకు 24 గంటల్లోనే నగదు జమ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్న మంత్రి

గత ప్రభుత్వం రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టిందని ఆరోపణ

జనవరి నుంచి కార్డుదారులకు రూ.18కే కిలో గోధుమపిండి పంపిణీ

రైతులకు ఉచితంగా 50 వేల టార్పాలిన్‌లు అందజేత

ఈ-క్రాప్ నమోదు చేసినా ధాన్యం కొంటామని రైతులకు భరోసా



అమరావతి : కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతోనే రైతులకు నిజమైన న్యాయం జరుగుతోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మిగతా..2లో

## భారత మహిళల ప్రపంచకప్ విజయంపై పాక్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ ప్రశంసలు

ఈ గెలుపు పాకిస్థాన్‌లోని అమ్మాయిలకు కూడా స్ఫూర్తినిస్తుందని వ్యాఖ్య

క్రీడలకు దూరంగా ఉంచే కుటుంబాల ఆలోచనలో మార్పు వస్తుందని ఆశాభావం

బీసీసీఐ మద్దతుతో మహిళల క్రికెట్ మరింత ఉన్నత స్థాయికి చేరుతుందని వెల్లడి

రిచా ఘోష్ పవర్‌ఫుల్ హిట్టర్ అని, మ్యాచ్‌ను మలుపు తిప్పగలదని కితాబు

ఫైనల్లో 5 వికెట్లు తీసిన దీప్తి శర్మ ప్రదర్శన అద్భుతమన్న లతీఫ్




భారత మహిళల క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్ గెలవడంపై పాకిస్థాన్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ చారిత్రక విజయం కేవలం భారత్‌లోనే కాకుండా, పాకిస్థాన్ వంటి దేశాల్లోని ఎందరో వర్ధమాన క్రీడాకారిణులకు స్ఫూర్తినిస్తుందని అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా, క్రీడల్లోకి రావడానికి కుటుంబాల నుంచి ఆంక్షలు ఎదుర్కొనే అమ్మాయిలకు ఈ గెలుపు ఒక కొత్త మార్గాన్ని చూపుతుందని అన్నాడు. మిగతా..2లో

## విజయవాడలో 'వసంతం-2025' చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం



2

★ ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్

★ 'కొత్తూరు వసంత వర్ణ' నూతన బ్రాండ్ ఆవిష్కరణ

★ సహజసిద్ధ రంగులతో తయారైన కొత్త బ్రాండ్

## అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టండి..
## అధికారులకి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

● ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

● ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.



మిగతాది 2లో

అమరావతి, నవంబరు5 : ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ(బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు పవన్ కల్యాణ్. ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం

## జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై
## ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది.

ఇందులో భాగంగానే ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో అమరావతి సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం బుధవారం సమావేశమైంది.

ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు చర్చిస్తున్నారు.

అమరావతి, నవంబరు5 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో అమరావతి సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం ... (గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్) ఇవాళ(బుధవారం) సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు,



2

## ఓటు చోరీతోనే బిహార్‌లో ప్రభుత్వ ఏర్పాటు



2

★ బిహార్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రియాంక గాంధీ

★ 20 ఏళ్ల పాలనపై ప్రజలు విసుగుచెందారని తెలుసుకున్న ఎన్‌డీఏ,

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో
## 100 శాతం టీవీకేదే గెలుపు



● అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే, టీవీకే మధ్యే ఉంటుంది

● నటుడు విజయ్ ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలనే అంశంపై నిర్ణయం విజయ్‌దే: టీవీకే

ఢిల్లి : తమిళనాడులో అధికార డీఎంకే పార్టీకి బలమైన ప్రత్యామ్నాయం టీవీకే అని ఆ పార్టీ చీఫ్ , సినీ నటుడు విజయ్ అన్నారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే, టీవీకే మధ్యే ఉంటుందని తెలిపారు. ఆ పోరులో టీవీకే 100 శాతం గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. కరూర్ తొక్కిసలాట ఘటనపై ఏక సభ్య కమిషన్‌ను తొందపాటుగా నియమించడాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారని వ్యాఖ్యానించారు. మహాబలిపురంలో టీవీకే పార్టీ ప్రత్యేక జనరల్ కౌన్సిల్ మీటింగ్‌లో మిగతా..2లో

## 1,314 మంది అభ్యర్థులు
## 3.75కోట్ల మంది ఓటర్లు
### బిహార్ తొలి విడత సమరానికి అంతా రెడీ

❖ తొలిసారి బిహార్ బరిలో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సారధ్యంలోని జనసురాజ్ పార్టీ

❖ అధికారం నిలబెట్టుకోవాలని పావులు కదుపుతున్న



బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే, మళ్లీ పీఠం దక్కించుకోవాలని

ఢిల్లి : బిహార్ తొలి విడత సమరానికి రంగం సిద్ధమైంది. 243 స్థానాలకుగాను తొలి దశలో 121 నియోజకవర్గాలకు గురువారం ఓటింగ్ జరగనుంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. అధికారం నిలబెట్టుకోవాలని పావులు కదుపుతున్న బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే, మళ్లీ పీఠం దక్కించుకోవాలని సర్వశక్తులు ఒడ్డుతున్న నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ మధ్య గట్టిపోటీ నెలకొంది. అయితే రాజకీయ వ్యూహకర్త మిగతా..2లో

## రేవంత్ రెడ్డి సవాల్‌పై కిషన్ రెడ్డి ఘాటు స్పందన



2

● ముందు ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని కిషన్ రెడ్డి డిమాండ్

● కాళేశ్వరం విచారణ తమ ఎన్నికల హామీ కాదని వ్యాఖ్య

● తమపై అనవసర ఆరోపణలు మానుకోవాలని రేవంత్‌కు హితవు

● కేసీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేయాలంటూ గతంలో సవాల్ విసిరిన సీఎం

## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ఉందన్న ముఖ్యమంత్రి

### జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ మైనారిటీలకు భరోసా ఇచ్చారని వెల్లడి

● బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే పరిస్థితి ఉంది.. ఈ విషయాన్ని కవిత చెప్పారు

● బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శ



మిగతాది 2లో

హైదరాబాద్ : బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే అవకాశం ఉందని, ఈ విషయాన్ని గతంలో కల్వకుంట్ల కవిత చెప్పారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు బుధవారం ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

## జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' విడుదల చేసిన కేటీఆర్...

❖ కేసీఆర్ నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే ఈరోజు కూర్చుంటున్నారన్న కేటీఆర్

❖ హైదరాబాద్ నగరాన్ని కేసీఆర్ అత్యంత భద్రత కలిగిన నగరంగా తయారు చేశారన్న కేటీఆర్

❖ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్ పెరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

### రేవంత్ రెడ్డికి సవాల్



హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక నివేదికను విడుదల చేశారు. 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' పేరుతో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో నగరంలో ఒక్క ఫ్లైఓవర్ అయినా నిర్మించారా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే రేవంత్ రెడ్డి మిగతా..2లో

## మొదటి పేజీ తరువాయి

### జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్

బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడుతున్నారు. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం (గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్) ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. ఈరోజు మంత్రుల బృందం సమావేశమై తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.

### విజయవాడలో 'వసంతం -2025' చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం

అమరావతి : విజయవాడ నగరంలోని ఎంజీ రోడ్డులో ఉన్న శ్రీ శేషసాయి కల్యాణ వేదికలో ఏర్పాటు చేసిన 'వసంతం-2025' చేనేత, చేతివృత్తుల ప్రదర్శనను రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ బుధవారం ప్రారంభించారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన సహజ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' అనే నూతన చేనేత బ్రాండ్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు, చేతివృత్తుల వారు రూపొందించిన ఉత్పత్తులను 70కి పైగా స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచారు. ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం మంత్రి లోకేశ్ అక్కడి స్టాళ్లను సందర్శించి, ఉత్పత్తులను పరిశీలించారు. కళాకారులతో మాట్లాడి వారి నైపుణ్యాన్ని అభినందించారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించాను. మన కళాకారుల ప్రతిభ అద్భుతంగా ఉంది. ప్రకృతి సహజసిద్ధ రంగులతో తయారుచేసిన 'కొత్తూరు వసంత వర్ణ' బ్రాండ్‌ను ఆవిష్కరించడం ఆనందదాయకం" అని తెలిపారు. చేనేత కళకు, చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

### భారత మహిళల ప్రపంచకప్ విజయంపై పాక్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ ప్రశంసలు

నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు, దక్షిణాఫ్రికాను ఓడించి తొలిసారి విశ్వవిజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐఏఎన్‌ఎస్‌తో మాట్లాడుతూ రషీద్ లతీఫ్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "భారత మహిళలు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. వారికి మా తరఫున అభినందనలు. పాకిస్థాన్‌లో ఇప్పటికీ చాలా మంది అమ్మాయిలు క్రీడల్లోకి రావడానికి కుటుంబాల నుంచి ఆంక్షలు ఎదుర్కొంటున్నారు. భారత్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి పరిస్థితి ఉండవచ్చు. కానీ, టీమిండియా విజయం అలాంటి పరిస్థితులను మెరుగుపరచడానికి సహాయపడుతుంది" అని వివరించాడు. బీసీసీఐకి ఉన్న సామర్థ్యంతో మహిళల క్రికెట్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లగలదని లతీఫ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. "సచిన్ టెండూల్కర్, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు ఫైనల్‌కు హాజరుకావడం మహిళల క్రికెట్‌కు ఎంత ప్రాధాన్యత పెరిగిందో చూపిస్తోంది. ఇది ఆరంభం మాత్రమే. ఈ విజయం ఒక్కదానితోనే సరిపెట్టుకోకుండా, భవిష్యత్తులో వారు మరిన్ని గొప్ప విజయాలు సాధించాలి" అని ఆకాంక్షించాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్‌లో టీమిండియా రికార్డు ఛేదనను లతీఫ్ ప్రత్యేకంగా ప్రస్తావించాడు. "రిచా ఘోష్ చాలా పవర్‌ఫుల్ ప్లేయర్. ఆమె ఆడిన చిన్న ఇన్నింగ్స్‌లే మ్యాచ్ గమనాన్ని మార్చేశాయి. ఆమె జట్టుకు విజయాలు అందించగల స్టార్ ప్లేయర్" అని కొనియాడాడు. ఇక ఫైనల్లో దీప్తి శర్మ ప్రదర్శనను అద్భుతమని అభివర్ణించాడు. "దీప్తి 5 వికెట్లు పడగొట్టింది. కీలక సమయంలో భాగస్వామ్యాన్ని విడదీసి భారత్‌ను తిరిగి పోటీలోకి తెచ్చింది. ఆమె సరైన సమయంలో వికెట్లు తీయడం వల్లే భారత్ సునాయాసంగా గెలిచింది" అని లతీఫ్ విశ్లేషించాడు

### బీజేపీలో బీఆర్ఎస్ విలీనమయ్యే పరిస్థితి ఉంది.. ఈ విషయాన్ని కవిత చెప్పారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ జోడో యాత్ర ద్వారా దేశంలోని మైనారిటీలకు రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారని అన్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి 3 నెలలైనా స్పందించలేదని విమర్శించారు. ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ ఇంకా అనుమతి ఇవ్వలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు.

### బ్లీహిల్స్ ప్రగతి నివేదిక' విడుదల చేసిన కేటీఆర్...

ఈరోజు కూర్చుని మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్ నగరాన్ని అత్యంత భద్రత కలిగిన నగరంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో క్రైమ్ రేటు 41 శాతం, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 60 శాతం పెరిగిందని ఆయన ఆరోపించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పట్టపగలు నేరాలు జరుగుతున్నాయని, పారిశ్రామికవేత్తల తలకు తుపాకులు పెట్టి బెదిరించే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు. నగరంలో తుపాకీ సంస్కృతి పెరిగిందని విమర్శించారు. రాష్ట్రానికి రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి, హోంమంత్రి అయినా, ఆయన చేతిలో పవర్ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ముంబై పోలీసులు వచ్చి చర్లపల్లిలో రూ. 12 వేల కోట్ల డ్రగ్స్ పట్టుకున్నారంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఎవరు చెత్త నగరంగా మార్చారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ లేకుంటే ముస్లింలు లేరనే అభిప్రాయం రేవంత్ రెడ్డికి ఉందని, ఈ భ్రమ నుంచి ముఖ్యమంత్రి బయటకు వస్తే మంచిదని హితవు పలికారు. మనది లౌకికవాద దేశమని అన్నారు. దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నా లేకపోయినా ముస్లింలు ఉంటారని అన్నారు.

### రేవంత్ రెడ్డి సవాల్‌పై కిషన్ రెడ్డి ఘాటు స్పందన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు అరెస్టుల సంగతి పక్కనపెట్టి, ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తమపై అనవసర ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు, 420 హామీలపై చర్చకు సిద్ధమా? కాళేశ్వరం కేసుపై విచారణ జరిపిస్తామని మేం ఎన్నికల్లో హామీ ఇవ్వలేదు. ముందు మీరు ఇచ్చిన హామీల గురించి మాట్లాడండి. ఆ తర్వాత మిగతా విషయాలు చర్చిద్దాం" అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని, అందుకే కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులను సీబీఐ అరెస్ట్ చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నెల 11వ తేదీలోగా వారిద్దరినీ సీబీఐతో అరెస్ట్ చేయించి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఈ ఆరోపణల నేపథ్యంలోనే కిషన్‌రెడ్డి పైవిధంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కాయి.

### ప్రజా పాలన నిజానిజాలు

బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యం పొందిన అమెరికాకు 16వ అధ్యక్షుడైన అబ్రహాం లింకన్ ప్రజాస్వామ్యాన్ని ఈ విధంగా నిర్వచించాడు. 'ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజలు ఏర్పర్చుకున్నది ప్రజాస్వామ్యం' అని. అయితే, ప్రస్తుతం ప్రపంచంలో నడుస్తున్న ప్రజాస్వామ్యాల దేశాలను పరిపాలించే ప్రభుత్వాలు ఈ విధంగా నడుస్తున్నాయా అన్నది సందేహాస్పదమే! ఎందుకు ఈ అనుమానాలు కలుగుతున్నాయో విశ్లేషిద్దాం! అగ్రరాజ్యాన్ని అనుకునే ఉగ్రరాజ్యం, అమెరికా సంగతి మొట్టమొదట తీసుకుందాం. మిగతా దేశాలన్నీ తమ తమ పరిశ్రమలు రూపొందించిన లేక వ్యవసాయం ద్వారా పండించిన వస్తువులను, పంటలను విదేశాలకు ఎగుమతి చేసి ధనం సంపాదించుకుంటే, అమెరికా ముఖ్యంగా యుద్ధ సామగ్రి అమ్మి బతుకుతుంది. మరి, ఏ దేశంలోనైనా ఆ ప్రజలే వారి ప్రభుత్వాలను ఎంచుకొని మనుగడ సాగించాలన్నది ప్రజాస్వామ్య సిద్ధాంతమైతే, వేరే దేశాల అంతర్గత విషయాల్లో కల్పించుకోవటం, రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం సృష్టించటం, లేదా రెండు దేశాల మధ్య వైరం ఉంటే వాటిలో ఒక దేశాన్ని ఎగదొయ్యడానికి అమెరికాకు హక్కు ఎలా ఉంటుంది? ఏ విధంగా తన యుద్ధ సామగ్రి అమ్ముకోవటానికి ఆ దేశాల ప్రజాస్వామ్య ప్రక్రియకు భంగం కలిగించవచ్చు? ఇక మన దేశ ప్రస్తుత పరిస్థితి చూద్దాం. మేధావులు చెప్పినట్టు ఒక దేశం, జాతి పరాయి పాలన నుంచి బయటపడగానే స్వాతంత్ర్యం రాగానే, ప్రజాస్వామ్య దేశం అయిపోదు. ఆ స్వాతంత్ర్యం రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, వ్యక్తిగత స్వేచ్ఛలను సాధించినప్పుడే ఆ దేశాన్ని ప్రజాస్వామ్య దేశం అనవచ్చు. దేశంలోని ప్రకృతి వనరులు, సృష్టించుకున్న సంపద బ్రిటిష్ వాడు దోచుకుంటే ఏమిటి, అదానీ, అంబానీ దోచుకుంటే ఏమిటి వ్యత్యాసం? సామాన్య ప్రజల కష్టాలు అలాగే ఉంటాయి కదా! మరి ఈ కోట్లాది సామాన్య ప్రజలకు నష్టం కలిగే విధానాలు ఎన్నుకున్న నాయకులు పాటిస్తుంటే వారిని నిలదీసే హక్కు లేనప్పుడు ఇది ప్రజాస్వామ్యం ఎలా అవుతుంది? ఐదేండ్లకు ఎన్నుకున్నా, ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు వాటిని ఆపే హక్కు ఇవ్వని రాజ్యాంగం ఎంతవరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడగలదు? అక్రమ సంపాదనతో బలిసిన బడా వ్యాపారస్థుల బ్యాంకు రుణాలు లక్షల్లో మాఫీ చేసి, సామాన్యుల రోజువారీ అవసరాలను తీర్చే వస్తువుల మీద జీఎస్టీలు వేయడం ప్రజాస్వామ్యమా?

## అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టండి.. అధికారులకి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

**మొదటి పేజీ తరువాయి**

ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.

అమరావతి, నవంబరు5 : ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ(బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు పవన్ కల్యాణ్. ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ



పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు.

కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్దిష్ట కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి ఆదేశాలు జారీ చేశారు పవన్ కల్యాణ్.

## 1,314 మంది అభ్యర్థులు- 3.75కోట్ల మంది ఓటర్లు

**మొదటి పేజీ తరువాయి**

ప్రశాంత్ కిషోర్ సారథ్యంలోని జనసురాజ్ పార్టీ తొలిసారి బిహార్ బరిలో దిగింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ప్రభావంపై ఉత్కంఠ నెలకొంది.

1,314 మంది అభ్యర్థులు- 3.75కోట్ల మంది ఓటర్లు

బిహార్? 243 నియోజకవర్గాలు ఉండగా 18జిల్లాల పరిధిలోని 121 స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటలకు ప్రారంభం కానున్న ఓటింగ్, సాయంత్రం 6గంటలకు ముగియనుంది. భద్రతా కారణాలతో సిమ్రిబఖ్తియార్‌పూర్, మహిషి, తారాపుర్, ముంగర్, జమల్‌పుర్, సూర్యగర్హ్ నియోజకవర్గంలోని 56 పోలింగ్ బూత్‌ల్లో ఓటింగ్ సాయంత్రం 5గంటలకే ముగియనుంది. తొలి విడతలో 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా 3.75కోట్ల మంది బిహారీలు వారి భవితవ్యాన్ని తేల్చనున్నారు. అందులో 122 మంది మహిళా అభ్యర్థులు కాగా జన్ సురాజ్ పార్టీ తరఫున ఓ ట్రాన్స్‌జెండర్ కూడా బరిలో ఉన్నారు. తొలి విడతలో ఓటువేయనున్న 3.75 కోట్లమంది కోసం కేంద్ర ఎన్నికల సంఘం 45వేల 341పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో 36వేల 733 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. 10.72లక్షల మంది తొలిసారి ఓటు వేయనున్నారు. ఈ విడతలో ఎన్డీయే భాగస్వామ్యపక్షం జేడీయూ అత్యధికంగా 57 స్థానాల్లో పోటీ చేస్తుండగా నుంచి 48 మంది, తరపున 14 మంది, రాష్ట్రీయ లోక్‌మోర్చా తరపున ఇద్దరు బరిలో




ఉన్నారు. మహాగఠ్‌బంధన్‌కు సంబంధించి అత్యధికంగా 73చోట్ల పోటీచేస్తుండగా కాంగ్రెస్ నుంచి 24మంది, తరపున 14 మంది రంగంలో ఉన్నారు. తొలిసారి బిహార్ ఎన్నికల బరిలో దిగిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సారథ్యంలోని జన్‌సురాజ్ పార్టీ నుంచి 119 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. రాజపకర్, బచ్వారా, బెల్దార్, గౌరాబౌరం, బిహార్ షరీఫ్ స్థానాల్లో మహాగఠ్‌బంధన్‌లోని భాగస్వామ్య పార్టీలైన ఆర్జేడీ, కాంగ్రెస్, కూటమి అభ్యర్థులతో పరస్పరం తలపడుతున్నాయి.

#### బరిలో 16 మంది మంత్రులు

బిహార్ తొలి విడతలో ప్రధాన కూటముల తరపున పలువురు ప్రముఖులు బరిలో ఉన్నారు. నీతీశ్‌కుమార్ సర్కార్‌లోని 16 మంది మంత్రులు మరోసారి తమ అదృష్టం పరీక్షించుకుంటున్నారు. అందులో ఉపముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాసహా బీజేపీకి చెందిన 11మంది మంత్రులు ఉన్నారు. సామ్రాట్ చౌదరీ తారాపుర్ నుంచి, విజయ్‌కుమార్ సిన్హా లఖిసరాయ్ నుంచి పోటీ చేస్తున్నారు. మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి, ఆర్జేడీ అగ్రనేత తేజస్వీయాదవ్ మూడోసారి రాఘోపుర్ నుంచి బరిలో నిలిచారు. ఆయన సోదరుడు, మాజీమంత్రి తేజ్‌ప్రతాప్‌యాదవ్ మహువా నుంచి పోటీచేస్తున్నారు. రఘునాథ్‌పుర్‌లో రాజకీయనేతగా మారిన గ్యాంగ్‌స్టర్ దివంగత మహ్మద్ షాబుద్దీన్ కుమారుడు ఒసామా సాహబ్ ఆర్జేడీ తరపున పోటీ చేస్తున్నారు. నలందలో జేడీయూ తరపున ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన శ్రవణ్‌కుమార్ ఎనిమిదోసారి రంగంలో ఉన్నారు. తొలిసారి ఎన్నికల బరిలో దిగిన జానపద కళాకారిణి మైతిలీ ఠాకూర్ బీజేపీ అభ్యర్థిగా అలీనగర్ నుంచి, కేసరిలాల్ యాదవ్‌గా సుపరిచితుడైన భోజ్‌పుర్ నటుడు-గాయకుడు శత్రుఘన్ యాదవ్ చాప్రా నుంచి పోటీలో ఉన్నారు. ఈనెల 11న మిగతా 122స్థానాలకు రెండోవిడతలో పోలింగ్ జరగనుంది. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ తర్వాత తొలిసారి బిహార్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 125 స్థానాలు గెలుపొంది అధికారం చేపట్టగా మహాగఠ్‌బంధన్ 110సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం టీవీకేదే గెలుపు

**మొదటి పేజీ తరువాయి**

పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాట జరిగిన తర్వాత పార్టీ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటుందని, కానీ ఇవన్నీ తాత్కాలికమేనని చెప్పారు. వీటన్నింటిని పరిష్కరించుకుందామని తెలిపారు. ప్రజల రూపంలో దేవుడు, ప్రకృతి మనతో ఉన్నారని, ఇంకెవ్వరూ మనల్ని ఆపరేలని అన్నారు. తొక్కిసలాట ఘటన తనను ఎంతో కలిచి వేసిందని చెప్పారు. జనరల్ కౌన్సిల్ మీటింగ్ ప్రారంభానికి ముందు తొక్కిసలాట మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అంతకుముందు ఈ సమావేశంలోనే 12 తీర్మానాలను పార్టీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇందులో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా విజయ్?ను ఎన్నుకుంటూ చేసిన తీర్మానం కూడా ఉంది. ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలనే అంశంపై నిర్ణయాన్ని పూర్తిగా విజయ్‌కే అప్పగిస్తూ తీర్మానించింది. సెప్టెంబర్? 27న టీవీకే పార్టీ అధ్యక్షుడు, సినీనటుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార సభ తీవ్ర విషాదాన్ని నింపింది. విజయ్ ర్యాలీలో తొక్కిసలాటలో జరిగి 41 మంది మృతి చెందగా, మరో 60 మందికిపైగా గాయపడ్డారు. మద్రాసు హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ఘటనపై దర్యాప్తును తొలుత సిట్ చేపట్టింది. అయితే, దీనిని సవాల్ చేస్తూ టీవీకే సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సిట్‌పై తమకు నమ్మకంలేదని, ఈ ఘటనపై %జదీ×% దర్యాప్తునకు ఆదేశించాలని కోరింది. పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం దర్యాప్తు బాధ్యతను సీబీఐకి అప్పగిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.

#### ప్రధాన కార్యాలయానికి సీబీఐ

కాగా, ప్రస్తుతం ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులు బాధిత కుటుంబాలు, ప్రత్యక్ష సాక్షులతోపాటు స్థానికుల నుంచి వాంగ్మూలాలను సేకరిస్తున్నారు. తాజాగా సోమవారం సీబీఐ అధికారులు తమిళగ వెట్రి కళగం ప్రధాన కార్యాలయానికి వెళ్లినట్లు తెలుస్తోంది. తొక్కిసలాట ఘటన జరిగిన సందర్భంలో పార్టీ ప్రచారానికి హాజరైన నేతలకు సంబంధించిన వివరాలు, కార్యక్రమానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు టీవీకే పార్టీ నేత నిర్మల్ కుమార్ వెల్లడించారు. ఇంకా పలువురు నేతలను కూడా వారు విచారించినట్లు



సమాచారం. ప్రచార సమయంలో తొక్కిసలాటకు గల కారణాలు తెలుసుకోవడానికి సీబీఐ అధికారులు అధునాతన 3%ణ% లేజర్ స్కానింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వివరించాయి. మరోవైపు ఈ ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు జరపడానికి దాదాపు 306 మందిని విచారించనున్నామని, ఇందుకుగాను వారందరికీ సమన్లు జారీ చేశామని అధికారులు తెలిపారు.

## ఓటు చోరీతోనే బిహార్‌లో ప్రభుత్వ ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి**

ఢిల్లీ: బిహార్‌లో ఓటు చోరీ ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఎన్‌డీఏ కోరుకుంటోందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. 20 ఏళ్ల పాలనపై ప్రజలు విసుగుచెందారని తెలుసుకున్న ఎన్‌డీఏ, ఓట్లు చోరీ పాల్పడుతోందని విమర్శించారు. బిహార్‌లోని చంపారణ్ జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'దేశంలోని ప్రస్తుత పరిస్థితి బ్రిటిష్ రాజు కాలాన్ని తలపిస్తోంది. హరియాణాలో జరిగిన ఓటు చోరీ ఉదంతాన్ని ప్రజలకు నా సోదరుడు రాహుల్ వివరించారు. ఎన్‌డీఏ ప్రతిదీ నాశనం చేస్తుంది. భవిష్యత్తులో ఎన్నికలు కూడా జరుగుతాయా లేదా అన్న అనుమానం కలుగుతోంది. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? వారిని అధికారం నుంచి తరిమికొట్టండి. బిహార్‌లో నేరాలు, అవినీతి, యువత విద్యపై దృష్టి పెట్టడం కన్నా, కాంగ్రెస్ పోస్టర్‌లో తేజస్వీ యాదవ్ ఫోటో ఎందుకు లేదన్నదానిపైనే ప్రధాని మోదీ ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్?ను ప్రధాని మోదీ తన ఎన్నికల ర్యాలీల వేదికలపై కూడా పక్కన ఉంచుకోరు' అని ప్రియాంకా వ్యాఖ్యానించారు.



గుజరాత్‌లోనే పరిశ్రమలు- బిహార్ నిర్లక్ష్యం : ప్రియాంక గాంధీ

ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సొంత రాష్ట్రమైన గుజరాత్?లోనే పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని, బిహార్?ను నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రియంకా గాంధీ ఆరోపించారు. 'గుజరాత్‌లోనే పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయంటేనే వారి ఉద్దేశం అర్థం చేసుకోండి. భూమి, వనరులను కార్పొరేట్లకు అప్పగించే వారు పేదల కోసం ఎప్పటికీ పనిచేయరు. మోదీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అంబానీ, అదానీల కోసం పని చేస్తుంది. ఎన్నికలు సమీపిస్తేనే ప్రజల దగ్గరకు వస్తుంది. పన్నులు, వ్యవసాయంలో అధిక ఖర్చులు కారణంగా బిహార్? రైతులు ఆదాయాన్ని పెంచుకోలేపోతున్నారు. మోదీ పాలనలో రైతులకు కనీస మద్దతు ధర దొరకడం లేదు. అప్పులు తీర్చడంలో జీవితమంతా గడుస్తోంది. అయితే కొందరు పెద్ద వ్యాపారుల అప్పులు మాత్రం మాఫీ అవుతున్నాయి' అని ప్రియాంక గాంధీ విమర్శించారు బిహార్ నిరుద్యోగం అధికంగా ఉండటం వల్లే యువత రాష్ట్రాన్ని విడిచి వలస వెళ్తున్నారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఇక ఎన్?డీఏ తీసుకొచ్చిన అగ్నిపథ్? పథకం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని ఆరోపించారు. నాలుగేళ్ల తర్వాత వారు నిరుద్యోగులవుతున్నారని అన్నారు. బిహార్?లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని ప్రియంకా గాంధీ తెలిపారు. ప్రతి పేద కుటుంబంలో కనీసం ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు. అలాగే ప్రభుత్వ విభాగాల్లో లక్షల కొద్దీ ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ఒక ఇల్లు లేదా 3.5 డెసిమల్ భూమి ఇస్తామని అన్నారు. అది మహిళల పేరు మీదనే ఉంటుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనిదినాలను రెండింతలు పెంచుతామని, అలాగే పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకొస్తామని చెప్పారు.

## కూటమి ప్రభుత్వంలోనే రైతుకు న్యాయం

**మొదటి పేజీ తరువాయి**

మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయన వెల్లడించారు. విజయవాడలోని సివిల్ సప్లై భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సుమారు రూ.12,200 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 4,041 రైతు సేవా కేంద్రాలు, 3,803 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేశామని, 16,700 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో పాల్గొంటారని వివరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని 6 కోట్ల గోతాలను అందుబాటులో ఉంచామన్నారు.

#### గత ప్రభుత్వ నిర్వాకం.. మా ప్రభుత్వ పారదర్శకత

గత ప్రభుత్వం రైతులకు రూ.1,670 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లిందని, ధాన్యం డబ్బులను 6 నుంచి 9 నెలల వరకు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిందని నాదెండ్ల మనోహర్ విమర్శించారు. అయితే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 87 శాతం ధాన్యం డబ్బులను కేవలం



48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసిందని గుర్తుచేశారు. ఈసారి ఆ సమయాన్ని 24 గంటలకు తగ్గించేందుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. తేమ శాతం కొలతలో పారదర్శకత కోసం ఒకే కంపెనీకి చెందిన యంత్రాలను వాడతామని, అవసరమైతే బ్లూటూత్ ద్వారా రీడింగ్ తీసుకునే వ్యవస్థ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వాట్సాప్‌లో "%ఎ×%" అని మెసేజ్ చేయడం ద్వారా రైతులు తమ ధాన్యం అమ్మకం షెడ్యూల్ చేసుకునే సౌకర్యాన్ని కూడా కల్పించామన్నారు.

#### కొత్త పథకాలు, రైతులకు భరోసా

జనవరి నుంచి రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కిలో గోధుమపిండిని రూ.18కే అందిస్తామని మంత్రి ప్రకటించారు. ఇందుకోసం 2,400 మెట్రిక్ టన్నుల గోధుమపిండిని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. నవంబర్ మాసంలో వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు 50 వేల టార్పాలిన్‌లను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ-క్రాప్‌లో పంట నష్టాన్ని నమోదు చేస్తే ప్రభుత్వం ధాన్యం కొనదంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దాన్ని ఎవరూ నమ్మవద్దని మంత్రి కోరారు. ఈ-క్రాప్‌లో నమోదైన ప్రతి గింజనూ నూటికి నూరు శాతం కొనుగోలు చేసి తీరుతామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే 39.51 లక్షల ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు పూర్తయిందని, 85 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ వైస్ చైర్మన్-ఎండీ ఢిల్లీ రావు, డైరెక్టర్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## జేపీ లోహియా ప్రభావం కోల్పోని బిహార్

ఒకరు తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని అక్బర్ పూర్‌కు చెందిన బనియా. మరొకరు తూర్పు ఉత్తరప్రదేశ్, బిహార్‌ల మధ్య ఉండే సితాబ్దియారాకు చెందిన కాయస్తుడు. ఇద్దరూ 20వ శతాబ్ది ప్రథమార్థంలో విదేశాలకు వెళ్లి చదువుకున్నారు. తిరిగి వచ్చి కాంగ్రెస్ గొడుగు క్రింద స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. జహహర్ లాల్ నెహ్రూ శిష్యులుగా కాంగ్రెస్‌లోని సోషలిస్టు శిబిరంలో కొనసాగారు. ఇరువురూ తర్వాత నెహ్రూకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ఒకరు రామ్ మనోహర్ లోహియా, మరొకరు జయప్రకాశ్ నారాయణ్. లోహియా జర్మనీలో చదువుకున్నారు. అమెరికాలోనూ, యూరప్‌లోనూ జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం, పాలనలో 60 శాతం వాటా కావాలని ఆయన అప్పుడే ప్రతిపాదించారు. పెట్టుబడిదారీ విధానాన్ని వ్యతిరేకించారు. మార్క్సిజమూ ఆయనకు నచ్చలేదు. దేశీయ సోషలిజాన్ని అన్వయించుకుని సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం పోరాడారు. ప్రభుత్వాలు ప్రజలకు పాలకులుగా కాకుండా సేవకులుగా ఉండాలన్నారు. అధికార వికేంద్రీకరణ కోరుకున్నారు. ఇంగ్లీషును సామ్రాజ్యవాద భాషగా అభివర్ణించారు. గోవా విముక్తికై పోరాడి అరెస్టయ్యారు. సోషలిస్టు పార్టీ సభ్యుడిగా లోక్‌సభలో రైతుల సమస్యలపై గళమెత్తారు. కోట్లాది భారతీయులు కేవలం మూడణాల ఆదాయంపై జీవిస్తున్నారని ఎలుగెత్తారు. ఆయన కృషి వల్లే 1967లో ఏడు ఉత్తరాది రాష్ట్రాల్లో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. జయప్రకాశ్ నారాయణ్ ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికాలోని విస్కాన్సిన్ విశ్వవిద్యాలయానికి వెళ్లారు సామాజిక శాస్త్రాలను అధ్యయనం చేశారు. మార్క్స్, ఎంగెల్స్ సిద్ధాంతాలను అధ్యయనం చేసి కమ్యూనిస్టుగా మారారు. భార్య ప్రభావతి ప్రభావంతో గాంధేయవాదిగా మారి కాంగ్రెస్ కార్యకలాపాల్లో పాలు పంచుకున్నారు. 1970లలో పోటెత్తిన కాంగ్రెస్ వ్యతిరేక ప్రభంజనంలో ఆయన కాంగ్రెసేతర శక్తులన్నిటికీ నాయకుడుగా మారి సంపూర్ణ విప్లవానికి పిలుపునిచ్చారు. ఎమర్జెన్సీ అనంతరం తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలోకి రావడం ఆయన ఉద్యమ స్ఫూర్తి వల్లే సాధ్యమయింది. లోహియా, జయప్రకాశ్ ఇరువురూ అధికారానికి వెంపర్లాడలేదు. ఎన్నడూ ఏ మంత్రి పదవినీ ఆశించలేదు. సోషలిస్టు సమాజ స్వప్నం నెరవేరకుండానే లోహియా 1967లో మరణించారు. తాను కారకుడైన కాంగ్రెసేతర జనతా ప్రభుత్వం అధికార కుమ్ములాటల్లో కుప్పకూలిపోతుంటే జయప్రకాశ్ విషాదగ్రస్తుడై మరణించారు. బిహార్‌లోనూ, ఉత్తరప్రదేశ్‌లోనూ ఇవాళ వెనుకబడిన వర్గాల ప్రాబల్యం విస్మరించలేని స్థానంలో ఉండేందుకు లోహియా, జేపీ నిర్మించిన పునాదులే కారణం. లాలూప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్ ఆ మహానాయకుల ప్రభావంతో ఎదిగిన వారే. ఆ ఇరువురు లోహియా స్కూలులో చదువుకుని జేపీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ పొందారని సంకర్షణ్ ఠాకూర్ అనే సీనియర్ జర్నలిస్టు 'బ్రదర్స్ బిహారీ' అనే పుస్తకంలో రాశారు. దేశ రాజకీయాల్లో లాలూ, నితీశ్ నిర్వహించిన పాత్ర తక్కువేమీ కాదు. బిహార్‌లో కాంగ్రెస్‌ను దెబ్బతీసే క్రమంలో ఇరువురూ కీలకపాత్ర పోషించారు. జాతీయ స్థాయిలో సంకీర్ణ ప్రభుత్వాలు తమ మద్దతు లేకుండా ఏర్పడని పరిస్థితి కల్పించారు. లాలూతో విభేదాల వల్ల నితీశ్ వేరుపడి బీజేపీతో చేతులు కలిపినప్పటికీ ఇరువురూ బిహార్ రాజకీయాల్లో ఇప్పటికీ తమ ప్రాబల్యం కోల్పోలేదు. భారతీయ జనతా పార్టీ ఇవాళ కేంద్రంలో నితీశ్ మద్దతుపై ఆధారపడి కొనసాగుతుండడమే కాక బిహార్‌లో ఆయన లేకుండా పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. నితీశ్ తన మనుగడ కోసం బిహార్‌లో బీజేపీ ప్రవేశానికి చేయూతనిస్తే, లాలూప్రసాద్ యాదవ్ బిహార్‌లో ఆ పార్టీ ప్రవేశాన్ని, ప్రభావాన్నీ అడ్డుకునేందుకు తీవ్ర యత్నం చేశారు. కేంద్రంలో పది సంవత్సరాలు యూపీఏ ప్రభుత్వం కొనసాగేందుకు దోహదం చేశారు. ఇప్పుడు తన కుమారుడు తేజస్వి వెనుక ఒక కొండలా నిలుచున్న లాలూ ప్రభావాన్ని తక్కువ అంచనా వేసేందుకు వీలు లేదు. ఒక రకంగా చెప్పాలంటే లాలూ, నితీశ్ ఇద్దరూ బిహార్‌లో వెనుకబడిన వర్గాలు రాజకీయ ప్రాభవం కోల్పోకుండా, జాతీయ పార్టీలు తమ మీద ఆధారపడి ఉండేందుకు కారణమవుతున్నారు. అంతే కాదు, ఎన్నికల అనంతరం ఆర్‌జేడీ, జేడీ(యు) చేతులు కలిపితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిన పరిస్థితి దాదాపు ప్రతి ఎన్నికల ఫలితాల అనంతరం కనపడుతుంది. ఆ రకంగా లోహియా, జేపీల వారసత్వాన్ని కొనసాగిస్తున్నట్లేనని అర్థమవుతోంది. నిజానికి వాజపేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే నితీశ్‌ను గుర్తించి ఆయనను ముఖ్యమంత్రిగా చేసేందుకు వీలు కల్పించారు. ఆ పరిస్థితి లాలూకు వీపీ సింగ్ హయాంలోనే లభించింది. 29వ ఏట లోక్‌సభ సభ్యుడైన అయిన లాలూ 42 సంవత్సరాల వయస్సులో ముఖ్యమంత్రి అయ్యారు. ఈ నేపథ్యంలో 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికలను అర్థం చేసుకోవల్సి ఉంటుంది. నితీశ్, లాలూ పార్టీలు తమ ప్రాధాన్యాన్ని అదే విధంగా కొనసాగిస్తారా లేదా అన్నదే ఈ ఎన్నికల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. 74 సంవత్సరాల నితీశ్ సంపూర్ణ ఆరోగ్యంతో లేకపోవచ్చు గానీ, ఆయన ప్రాధాన్యం కోల్పోయిన నాయకుడు ఎంతమాత్రం కాదు. మెజారిటీ పరిశీలకులు ఆయన ప్రభుత్వం పట్ల ప్రజా వ్యతిరేకత లేదని విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు అత్యధిక సంఖ్యలో మద్దతునిస్తున్నారు. విద్యార్థినులకు సైకిల్ పంపిణీ పథకం ఆయనకు మంచి పేరు తెచ్చింది. నితీశ్ ఆరోగ్యం పట్ల ఏ వ్యతిరేక ప్రచారం జరిగినా, ఆయనను ఈ సారి బీజేపీ ముఖ్యమంత్రి చేయబోదన్న అభిప్రాయం వ్యాప్తి చెందినా అది ఆయన పట్ల సానుభూతికే దారితీస్తున్నదని ఒక అంచనా. ఏ విధంగానైనా తాను పోటీ చేసిన సీట్లలో కనీసం సగం సీట్లు, అంత కంటే ఎక్కువ సీట్లు గెలుచుకునే శక్తి నితీశ్‌కు ఉన్నదని చెప్పేందుకు ఆస్కారం ఉన్నది. ఇక ఆర్‌జేడీ పట్ల కూడా గడచిన రెండు ఎన్నికల్లో వ్యతిరేకత

## పాఠాలు నేర్వని ప్రభుత్వం

ఎంతో భక్తి ప్రపత్తులతో ఆలయ సందర్శనకొచ్చేవారికి కనీస రక్షణ చర్యలు తీసుకో వటం ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వానికి చేతగాదని మరోసారి నిరూపణయింది. భక్తులందరూ పవిత్రంగా భావించే కార్తిక ఏకాదశి రోజైన శనివారం శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో రెయిలింగ్ ఊడిపడి తొక్కిసలాట జరిగి 9 మంది ప్రాణాలు కోల్పోయిన తీరు ఆయన ఏలుబడికి అద్దం పడుతోంది. ఈ విషాద ఘటనలో 20 మందికి పైగా గాయపడ్డారు. వెనువెంటనే ఘటనాస్థలికొచ్చిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కొన ఊపిరితో ఉన్న కొందరికి సీపీఆర్ చేయటంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. ఆయన చొరవ కారణంగానే అంబులెన్స్‌లు వచ్చి గాయపడినవారిని ఆస్పత్రులకు తరలించాయి. లేకుంటే మృతుల సంఖ్య ఇంకా పెరిగేది. రాష్ట్రంలో ఎన్డీయే సర్కారు అధికారంలోకొచ్చాక ఇలాంటి దుర్ఘటన జరగటం ఇది మూడోసారి. ఈ ఏడాది జనవరిలో పుణ్యక్షేత్రమైన తిరుపతిలో వైకుంఠ ఏకాదశి రోజున టీటీడీ, ప్రభుత్వ యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేయటంలో చూపిన నిర్లక్ష్యం పర్యవసానంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు మరణించారు. మరో 43 మంది గాయ పడ్డారు. శతాబ్దాల చరిత్ర కలిగిన తిరుపతిలో ఇటువంటి దారుణం జరగటం అదే ప్రథమం. అటు తర్వాత మార్చిలో సింహాచల క్షేత్రంలో అక్షయ తృతీయ సందర్భంగా ఎంతో వేడుకగా జరిగే చందనోత్సవంలో తొక్కిసలాట చోటు చేసుకుని ఏడుగురు చనిపోయారు. 2015లో ఇదే చంద్రబాబు సీఎంగా ఉండగా ఆయన కారణంగా, ఆయన సమక్షంలో రాజమహేంద్రవరంలో పుష్కరాల్లో తొక్కిసలాట జరిగి 29 మంది బలయిపోయారు. అనుకోని దుస్సంఘటనలు జరిగినప్పుడు వెనువెంటనే బాధ్యులెవరో గుర్తించి చర్య తీసుకోవటానికి పాలకులు ఉద్యుక్తులవుతారు. బాబు ఒక్కరు మాత్రం కబురు తెలిసిన వెంటనే సాకుల కోసం వెదుకుతారు. ఇలాంటివి సర్వసాధారణమేనన్న తర్కానికి దిగుతారు. పుష్కరాలు మొదలుకొని తిరుపతి, సింహాచలం తొక్కిసలాటల వరకూ ఆయన బాణీ అదే. ఇప్పుడు కూడా దాన్నే తు.చ. తప్పకుండా పాటించారు. కాశీబుగ్గ ఆలయం ప్రైవేటు వ్యక్తిదట. ఆ రోజు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని పోలీసులకు సమాచారం లేదట. ఇంకా నయం... కార్తిక ఏకాదశి రోజున ఆలయాలకు భక్తులొస్తారను కోలేదని అనలేదు! ఇంతకూ తిరుపతి, సింహాచలంలో తొక్కిసలాటలు చోటుచేసుకున్న ప్రాంగణాలు ఎవరి అధీనం లోనివి? చాలాముందుగా తెలిసినా అక్కడ బాబు సర్కారు ఒరగబెట్టిందేమిటి? పోలీసుల సంగతలా ఉంచి అనుకోనిది జరిగితే ముందుకు రికేందుకు అంబులెన్స్‌లూ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలనైనా అందుబాటులో



ఉంచగలిగారా? మరి ఎవరిని వంచించటానికి ఈ మాటలు? టీడీపీ వందిమాగధ మీడియా ఆయన్ను మించిపోయింది. ఫలానా రోజొచ్చే పర్వదినం మళ్లీ జన్మలో రాదని సోషల్ మీడియాలో ఊదరగొట్టేవారు పెరిగి పోవటం వల్లే ఈ దురదృష్టకర సంఘటన జరిగిందట! పర్వదినాలేవో పంచాంగాలే చెబుతాయి. దేవదాయ శాఖ ఆలయమైనా, ప్రైవేటు ఆలయమైనా భక్తులు క్యూ కడతారు. చెప్పినా చెప్పకున్నా ఏర్పాట్లు చేయటం ప్రభుత్వ బాధ్యత. చంద్రబాబు గుర్తించారో లేదోగానీ, తెలియదు... చెప్పలేదు అనే రోగానికి మూలం మరోచోట ఉంది. 'నలుగురు కూడిన కాడ నరలోకం యముడుండు' అని గద్దర్ ఒక పాటలో అన్నట్టు పదిమంది జమయితే పోలీసులు అనుమానంగా చూస్తారు. అది నిరసనైనా, ఉత్సవమైనా, ఊరేగింపైనా వారి స్పందన ఒకేలా ఉంటుంది. అంతమంది గుమిగూడటానికి ముందస్తు అనుమతులున్నాయా అని ఆరా తీస్తారు. తగిన చర్యలు తీసుకుంటారు. ఇంటెలిజెన్స్ విభాగం నిమగ్నమయ్యేది అలాంటి సమాచార సేకరణ లోనే. మరి బాబు రక్షకభటులేం చేశారు? డాక్టర్ సీదిరి అప్పలరాజు, వైఎస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు సహాయచర్యల్లో పాల్గొంటుండగా ప్రత్యక్షమయ్యారు. రాజకీయ కక్ష సాధింపులకు ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసేచోట, రెడ్‌బుక్ రాజ్యాంగం అమలయ్యేచోట ఇంతకన్నా మెరుగ్గా పోలీసులు వ్యవహరిస్తారని ఆశించలేం. ఇప్పటికైనా బాబు తెలివి తెచ్చుకుని సవ్యంగా పాలించటం మొదలెట్టాలి. జనం ప్రాణాలు అరచేత బట్టుకుని ఉత్సవాలకెళ్లే దురవస్థ నుంచి తప్పించాలి.

## వీణ పక్కన బ్యాట్.. స్త్రీ స్వరానికి కొత్త స్వరం

ఈ దేశంలో క్రికెట్ కేవలం ఒక ఆట కాదు.. అది భావోద్రేకం, భక్తి, ఒక మతం. కానీ ఆ మతంలో ఇన్నాళ్లూ పూజారులు పురుషులే. బ్యాట్ ఎత్తే హక్కు మగవాళ్లకే, చప్పట్లు కొట్టే బాధ్యత ఆడవాళ్లకే అనే మౌన ఒప్పందం మన సమాజం రాసుకుంది. కాలం మారినా ఆ గీత మాత్రం అలాగే ఉంది. కానీ ఈ రోజు ఆ గీత దాటిన క్షణం. ఆ మైదానంలో మహిళల చేతుల్లో మెరుస్తున్న ప్రపంచకప్ కేవలం ట్రోఫీ కాదు. అది శతాబ్దాల నిశ్శబ్దానికి సమాధానం, సమానత్వానికి ఒక ధైర్య ప్రకటన.

### రీయింబర్స్‌మెంట్ అడిగితే విజిలెన్స్ దాడులా?

మహిళల ప్రపంచకప్ విజయం అనేది కేవలం క్రీడా వేదిక మీద గెలుపు మాత్రమే కాదు. శతాబ్దాలుగా నిలిచిన సాంస్కృతిక నిబంధనపై సూటిగా దూసుకు పోయిన ఒక ధైర్య ఘోష. అమ్మాయిలను ప్రకృతి చేసినట్టు 'బలహీనులు' అనే ముద్ర వేసి క్రీడలకు దూరం పెట్టాం. కానీ ఇవాళ మనమే గీసుకున్న గీత దాటి మన ఆడ బిడ్డలు ప్రపంచానికి ముఖ్యంగా మన దేశానికి ఒక పాఠం నేర్పారు. కానీ ఈరోజు ఆవిడలు, ఆ కూతుర్లు, ఆ అక్కలు తమ చేతులతో ప్రపంచకప్ ఎత్తి నప్పుడు, కళ్లలో తారల్లా వెలిగింది ఒక బాధ, ఒక ఆనందం.

### ఆట అనవసరం అంటూ..

భారత దేశంలో క్రికెట్ కేవలం ఒక ఆట కాదు. ఇది ఒక సామాజిక నిర్మాణం. ఇది ప్రతి ఇంట్లో నదిలా ప్రవహించే భావోద్వేగం. చాలామందికి పుట్టినప్పుడే నిర్ణయించబడే 'అబ్బాయిల స్వప్నం'. అలాంటి కప్ మన మహిళా జట్టు గెలిచినప్పుడు నాలో ఏదో తెలియని ప్రజాస్వామ్య వెలుగు సమానత్వ వెలుగు కళ్ల నిండా నిండుకుంది. ఒక బాలిక బ్యాట్ పట్టుకునప్పుడు దాన్ని కల కంటే అనవసర ధైర్యం అన్న వాళ్లు.. ఆమె పరుగులు తీస్తూ రన్స్ స్కోర్ చేసేప్పుడు కొంచెం కూడా గృహస్త లక్షణాలు లేవని మర్చిపోయిందని విమర్శించిన వాళ్లు.. ఆమెకి చెమట పట్టినప్పుడు 'పాపం..అమ్మాయే కదా' అని జాలి పేరుతో అడ్డుకున్న వాళ్లు మన మధ్య మన ఇళ్లలోనే ఉన్నారు.. నిజం కాదా? అమ్మాయిల కలలకు స్టేడియం వెలుగులు ఒక కల కదా! వంటగది దీపమే సరిపోతుందని ఎంతమంది తమ కూతుళ్లను ఆపి ఉంటారు?

జీవనశైలిలో మార్పులు... ఆరోగ్యానికి ముప్పు

### ఆ ట్రోఫీ ఎత్తిన క్షణం..

సౌత్ ఆఫ్రికన్ క్రీడాకారిణి కొట్టిన బంతిని క్యాచ్ పట్టే ప్పుడు స్క్రీన్ మీద చూసాను ఒక చిన్నారి ఆనందంతో ఎగు రుతూ గెంతుతూ కనిపించింది. అది కేవలం ఒక విజయానందం కాదు. తన భవిష్యత్తు




తలుపు తెరుచుకున్న శబ్దం ఆమెకి ఎవరో చెబుతున్నట్టు కనిపిస్తుంది. మైదానంలో ట్రోఫీ ఎత్తిన అమ్మాయిలని చూస్తే కంట్లో కన్నీరు, మనసులో గర్వం, వాళ్ల కళల్లో నుంచి గతం కన్నీరై కారి ఉంటుంది. ఉదయం 4 గంటలకు లేచి ప్రాక్టీస్ చేసిన అమ్మాయిలు.. ఒకే కిట్‌ని ఇద్దరు పంచుకున్న రోజులు...'ఇవి మగవాళ్ల ఆటలు' అని తల్లిదండ్రుల అన్న మాటలు.. బట్టల కన్నా బ్యాట్ ఖరీదు ఎక్కువగా అనిపించిన సమయాలు. ఆడవాళ్లు ఆడే ఆటకాదిదీ అని వెక్కిరించి క్షణాలు.. ఇవన్నీ వాళ్ల ముందు ఆ క్షణం కనిపించి ఉంటాయ్. అయినా వాటి అన్నింటిని దిగమింగుకొని గెలుపును జయించారు వాళ్లు..

క్వాంటం వ్యాలీ నుంచి గూగుల్ ఏఐ హబ్‌దాకా.. టెక్నాలజీ విప్లవానికి ఏపీ వేదిక

అమ్మాయిల క్రీడల కోసం ఏం చేశాం?

అమెరికా 'టైటిల్ %×శ%'తో పిల్లలకి సమాన క్రీడా హక్కు ఇచ్చింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సమాన వేతనం అమలు చేశాయి. ఇంగ్లండ్ పాఠశాలల్లో మహిళా క్రీడలు తప్పనిసరి చేసింది. కానీ మనం? ఇన్నాళ్లూ ప్రేరణ ఇచ్చాం.. చేయాలి గెలవాలి అన్నాం.. కానీ సమాన అవకాశం మాత్రం ఇవ్వలేదు. అంత ఎందుకు? సెమిస్‌లో మ్యాచ్ గెలిచి ఈ కప్పు గెలవడానికి కారణమైన ఓ క్రీడాకారిణిని తన దేవుడిని తలచుకున్నందుకు ట్రోల్ చేసి నానా బూతులు తిట్టాం.. ఇప్పుడు మనం గమనించాల్సిందీ.. ఈ విజయం మనకిచ్చిన ప్రశ్నలు ఏంటి అని? మన స్కూళ్లలో అమ్మాయిలకూ, అబ్బాయిలకు మైదానం ఉందా? ఉంటే సమానంగా ఉందా? మహిళా జట్లకు స్పాన్సర్‌లు ఇచ్చే లెక్కకట్టే విలువ ఎప్పుడు సమానమవుతుందని? గ్రామీణ బాలికల శ్రమకు తగిన వేదిక మనం ఎప్పుడు నిర్మిస్తాం? గెలిచినప్పుడు ఆ ఒక్కరికే భూమి, పైకం ఇచ్చి పబ్లిసిటీ చేసుకోవటమేనా? ఇలాం టివన్నీ ఆలోచించాలి మనం..

సంగీత వాయిద్యాలే చిరునామానా?

ప్రపంచకప్ ట్రోఫీ వాళ్ల చేతులలో అద్భుతంగా మెరుస్తూ ఉండచ్చు. కానీ అది 4 దశాబ్దాల కల.. ఇన్నేళ్ల నిశ్శబ్ద పోరాటం. వాళ్లను నమ్మి పంపిన తల్లితండ్రుల విశ్వాసం. వాళ్ల చెమటతో రాసుకున్న గీతలు. సమాజపు చూపుల్ని తట్టుకున్న ధైర్యం. ఈ గెలుపుతో మన సంస్కృతికి కొత్త అర్థం వచ్చిందనీ గట్టిగా చెప్పగలను. సంగీత వాయిద్యాలే స్త్రీల చిరునామా అన్నచోట వీణ పక్కన బ్యాట్ కూడా ఇపుడు ఆడవాళ్లకి హక్కు అవుతుంది. అమ్మాయిల అడుగులు తక్కువ శబ్దం చేస్తున్నా కూడా అవి దేశాన్ని ముందుకు నడిపే శక్తి అవుతాయి. ఇక మీదట.. అమ్మాయి మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు దానిని 'ధైర్యం' అని ముద్రిం చకండి. అది కూడా ఆమె హక్కు.

గెలిచే అవకాశాలు కల్పించాలి!

క్రికెట్ కేవలం మగ వాళ్లకే అన్న భావనని పటాపంచలు చేసిన ఈ స్త్రీలు సమాన హక్కులకు ప్రతినిధులుగా క్రికెట్ బాషలోనే మాట్లాడి పితృస్వామ్య ముఖం మీద చాచికొట్టారు. వాళ్లు గొంతెత్తి చెప్తున్నారు. ప్రపంచాన్ని గెల వకుండా మమ్మల్ని ఎవరూ ఆపలేరు.. ఒకటి మాత్రం నిజం 'అమ్మాయిల కలలను చిన్నగా చూడడం అంటే దేశ కలనే చిన్నచేయడమే'. దేశం ఈ రోజు క్రికెట్ ప్రపంచకప్ గెలిచింది. కానీ రేపు? ఈ దేశం ఈ క్రీడలోనైనా, ఇతర క్రీడల్లోనైనా అమ్మా యిలు గెలిచే కల కని దానిని సాకారం చేసుకునేందుకు మౌలిక అవసరాలు అన్నీ ఆడే అమ్మాయిలకు కల్పించాలి.

## మళ్లీ అణ్వస్త్ర పోటీ

ప్రపంచంలో మొట్టమొదటి అణ్వస్త్ర దేశం అమెరికా. అణుబాంబుతో దాడి జరిపిన దేశం కూడా అమెరికాయే. ఇప్పుడు అదే అమెరికా మరోసారి అణుపరీక్షలు జరుపబోతున్నదని వెలువడుతున్న వార్తలు సహజంగానే ఆందోళన కలిగిస్తున్నాయి. 33 ఏండ్ల విరామం తర్వాత అణుపరీక్షలు ఎందుకు ఆదేశించారన్న ప్రశ్నకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చూపుతున్న కారణాలు కొంత హాస్యాస్పదంగానే



సమంగా ఉండటం అనుమానాలకు బలం చేకూర్చింది. అయితే, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి ఇచ్చే అప్పులతో నెట్టుకొస్తున్న పాక్ ఆ రెండు సంస్థల షరతుల కారణంగా అణుపరీక్షలు జరిపే సాహసానికి ఒడిగట్టబోదనేది నిపుణుల నిశ్చితాభిప్రాయం. ప్రస్తుత అస్పష్ట పరిస్థితుల నేపథ్యంలో ఒకవేళ అమెరికా అణుపరీక్షలను పునరుద్ధరిస్తే భారత్ తనకు తానుగా విధించుకున్న అణుపరీక్షల నిషేధాన్ని వదిలిపెట్టి హైడ్రోజెన్ బాంబు పరీక్షలను చేపట్టాలనే వాదనలు వినవస్తున్నాయి. అణ్వస్త్రాలతో ఎదురుదాడి తప్ప ప్రథమ దాడి జరపబోమనే విధానం భారత్ సుదీర్ఘకాలంగా అనుసరిస్తున్న సంగతి తెలిసిందే. ప్రపంచంలో ఎన్నో యుద్ధాలను తాను ఆపినట్టు అమెరికా అధ్యక్షుడు పదే పదే చెప్పుకుంటున్నారు. ఇంతగా యుద్ధ నివారణకు కృషి చేసినందుకు నోబెల్ శాంతి బహుమతి తనకే రావాలని ట్రంప్ మంకుపట్టు పట్టారు కూడా. అయితే, అదే ట్రంప్ తాజాగా అణుపరీక్షలకు ఆదేశించడం ఆయుధ పోటీని పెంచే అవకాశాలున్నాయి. ప్రతిదానికీ టారిఫ్‌ల పేరు చెప్పి అదుపు చేయాలని చూసే ట్రంప్ పాక్ అణుపరీక్షలు జరిపిందని చెప్పడాన్ని

ఉన్నాయి. రష్యా, చైనా, పాకిస్థాన్, ఉత్తర కొరియా జరుపుతున్నాయి కనుక తామూ జరుపుతామని ఆయన అంటున్నారు. తమ వద్దనున్న అణ్వాయుధాల విశ్వసనీయతను నిర్ధారించుకునేందుకు అణుపరీక్షలు తప్పవనేది ఆయన వాదన. అయితే కొన్ని దశాబ్దాలుగా ఉత్తర కొరియా తప్ప మరే దేశమూ అణుపరీక్ష జరిపిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో అమెరికా తీరు తీవ్ర విమర్శలకు గురవుతున్నది. పాక్‌తో సహా మిగతా దేశాలన్నీ రహస్యంగా, భూగర్భంలో పరీక్షలు నిర్వహిస్తున్నాయని ట్రంప్ 'సీబీఎస్ 60 మినిట్స్' ఇంటర్వ్యూలో చెప్పడం గమనార్హం. దీంతో పొరుగుదేశం కదలికలపై భారత్ దృష్టి పెట్టాల్సిన అవసరం ఏర్పడుతున్నది. ఆపరేషన్ సిందూర్ జరుగుతుండగా పాక్ అణ్వస్త్రాల ప్రస్తావన తెచ్చి భారత్‌ను భయపెట్టాలని చూసిన సంగతి తెలిసిందే. అయితే దాదాపుగా ఆ సమయంలోనే పాక్ భూగర్భ రహస్య అణుపరీక్షలు జరిపి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ఏప్రిల్, మే మాసాల్లో పాక్-ఆఫ్ఘన్ సరిహద్దుల్లో రిక్టర్ స్కేల్‌పై 4, 4.7 పాయింట్ల భూకంపాలు నమోదయ్యాయి. వాటి తీవ్రత 1998లో పాక్ జరిపిన అణు పరీక్షలతో ఎలా చూడాలి? చాటుగా జరిపినా, నేరుగా జరిపినా ఆపడానికి, ఆపై అదుపు చేయడానికి తనదైన రీతిలో స్పందించాల్సిన అమెరికా తానూ ఆయుధ పోటీకి దిగడం సరికాదు. అస్థిర ప్రపంచంలో అగ్రరాజ్యం తీరు ఆయుధపోటీకి ఆజ్యం పోసేదిగా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. పనిలోపనిగా అణ్వస్త్ర నిరోధక ఒప్పందాలను, ఇతర అంతర్జాతీయ నిబంధనలను గాలికి వదిలేయడం దేశాల శాంతియుత సహజీవనానికి తీవ్ర విఘాతం కలిగించే విషయమని చెప్పక తప్పదు.

## చిలకలూరిపేట జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### ఆన్లైన్ డెలివరీ బాయ్‌కు తీవ్ర గాయాలు



గణపవరం (అక్షర విజేత) : గుంటూరు–చిలకలూరిపేట జాతీయ రహదారిపై గణపవరం, తిమ్మాపురం మధ్యలో గల పరంధామయ్య కంపెనీ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గుంటూరు నుండి చిలకలూరిపేట వైపు వెళ్తున్న ఒక స్విఫ్ట్ డిజైర్ కారు అదుపు తప్పి, ఒక్కసారిగా డివైడర్‌ను ఢీకొట్టి, అనంతరం ఒంగోలు నుండి గుంటూరు వైపు వెళ్లే మార్గంలోకి దూసుకెళ్లి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ మార్గంలో స్కూటీపై వెళ్తున్న ఓ ఆన్‌లైన్ డెలివరీ బాయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్కూటీ పూర్తిగా నుజ్జు నుజ్జు కాగా, కారు కూడా పూర్తిగా ధ్వంసమైంది. కారు నడుపుతున్న వ్యక్తికి మాత్రం స్వల్ప గాయాలైనట్లు సమాచారం. ప్రమాదం గురించి తెలియగానే, ఎడ్లపాడు ఎస్ఐ శివరామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన డెలివరీ బాయ్‌ను వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అనంతరం ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## రాజ్యాంగం దినోత్సవం,చెకుముకి పోటీలలో తిమ్మాపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ.

### మండల,నియోజకవర్గ స్థాయి పోటీలలో ఫస్ట్ ప్లేస్.



యడ్లపాడు (అక్షర విజేత) : ఎడ్లపాడు మండల పరిధిలోని తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ మరియు రాజ్యాంగ దినోత్సవ పోటీల్లో తమ ప్రతిభతో సత్తా చాటారు.చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మండల స్థాయిలో మొదటి స్థానం సాధించారు. పదవ తరగతి విద్యార్థి కార్తీక్, తొమ్మిదో తరగతి విద్యార్థినులు లావణ్య లక్ష్మి, పి. నాగ వైష్ణవి సాయి చెకుముకి పోటీల్లో మండల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రసంగ పోటీల్లో విద్యార్థి వి. క్రాంతి కుమార్ మండల స్థాయిలో మొదటి స్థానాన్ని, నియోజకవర్గ స్థాయిలో మూడవ స్థానాన్ని సాధించి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చాడు.పల్నాడు జిల్లా స్థాయిలో కూడా తమ ప్రతిభను ప్రదర్శిస్తారని ఉపాధ్యాయులు నమ్మకం వ్యక్తం చేశారు.విజేతలకు ప్రధానోపాధ్యాయులు ఏ.వి. నాయుడు, ఉపాధ్యాయులు కె. ఎలీషా, ఎం. రాజేశ్వరి,ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## పట్టణంలోని పలు వార్డులలోని శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



చిలకలూరిపేట (అక్షర విజేత) : చిలకలూరిపేట పట్టణంలోని మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలోని 37వ వార్డు నందు 9.5లక్షలతో డ్రైన్ 34 వార్డు 8.7 లక్షలతో రోడ్ 32 వ వార్డు లోని 16.0లక్షలతో రోడ్ నిర్మాణం పనులకు కొరకు శంకుస్థాపన చేయడం జరిగినది ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిధులు మున్సిపల్ చైర్మన షేక్. రఫాని ఆయా వార్డులకు సంబంధించి కౌన్సిలర్లు శివమ్మ, కోటనాయక్, రాజేంద్ర,ఇన్చార్జిలు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని మన శాసనసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పైవార్డులలో శంకుస్థాపనలే నిదర్శనమని అన్నారు.

## నేడు అన్నవరం సత్యదేవుని గిరి ప్రదక్షిణ.. పటిష్ట భద్రతా ఏర్పాట్లు..

,విశాఖపట్నం (అక్షర విజేత) : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరంలో నేడు శ్రీ సత్యదేవుని గిరి ప్రదక్షిణ ఘనంగా జరగనుంది.సుమారు 9 కిలోమీటర్ల మేర ఈ గిరి ప్రదక్షిణ కొనసాగనుంది.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటలకు పల్లకీలో, మధ్యాహ్నం 2 గంటలకు సత్య రథంపై రెండు విడతలుగా గిరి ప్రదక్షిణ ప్రారంభమవుతుంది. సుమారు 3 లక్షల మంది భక్తులు ఈ మహోత్సవంలో పాల్గొంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటీవల కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది.. పోలీసు, వైద్య, రవాణా శాఖల సమన్వయంతో భక్తుల రక్షణ కోసం అదనపు సిబ్బందిని మోహరించారు.కాగా, కార్తిక పౌర్ణమి సందర్భంగా ప్రతీ ఏడాది కాకినాడ జిల్లా అన్నవరం సత్యనారాయణ స్వామి గిరిప్రదక్షిణ నిర్వహించే విషయం విదితమే. ఏడాది ఏడాదికి భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుంది.బుధవారం ఉదయం 8 గంటలకు పల్లకీలో స్వామి, అమ్మవార్ల ఊరేగింపు జరుగుతుంది. అనంతరం కొండ దిగువన తొలిపావంచాల వద్ద నుంచి మధ్యాహ్నం 2 గంటలకు సత్యరథం ప్రారంభమవుతుంది. ఇక్కడ నుంచే భక్తుల గిరిప్రదక్షిణ ప్రారంభం కానుంది సుమారు 9.2 కిలో మీటర్ల మేర సాగే ఈ గిరిప్రదక్షిణలో.. భక్తులకు ఇబ్బంది కలగకుండా.. ఆహారం, పండ్లు, తాగునీరు అందించేందుకు స్టాల్స్ ఏర్పాటు చేశారు అధికారులు.ఇటీవల కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటుంది.

## గురుకుల విద్యార్థులను దత్తత తీసుకున్న పడాల ట్రస్ట్.....




కోట నందూరు (అక్షర విజేత) : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం గురుకుల విద్యార్థులను పడాల చారిటబుల్ ట్రస్ట్ దత్తత తీసుకున్నట్టు ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ జిల్లా తుని మండలం లోవకొత్తూరులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థులను కాకినాడకు చెందిన పడాల చారిటబుల్ ట్రస్ట్ దత్తత తీసుకున్నట్లు తెలియజేశారు.20 25 సంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులను 10వ తరగతి పూర్తి అయ్యేవరకు పడాల ట్రస్ట్ వారే విద్యాపరంగా బుక్స్, బ్యాగ్స్, సైన్స్ సామాగ్రి, మ్యాథ్స్ సామాగ్రి, మరియు ఇన్నర్స్ తో పాటు ప్రతి విద్యార్థికి రెండు జతల దుస్తులను కుట్టించి ఇచ్చుటకు దాదాపు ఒక్కొక్క విద్యార్థికి సంవత్సరానికి 10 వేల రూపాయలు



చొప్పున 80 మంది విద్యార్థులకు 8 లక్షల రూపాయలు మరియు కౌన్సిలింగ్ కెరీర్ గైడెన్స్ ఇస్తున్నారని తెలియజేస్తూ, పడాల ట్రస్ట్ కాకినాడ వారు గత 23 సంవత్సరముల నుండి విద్యారంగానికి ఎనలేని సేవ చేస్తున్నందుకు వారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాసంస్థల తరపునుండి, బోధనా సిబ్బంది తరపునుండి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పడాల ట్రస్ట్ డైరెక్టర్ కర్రీ శ్రీనివాస్ మరియు వారి టీము, గురుకులం బోధనా, బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మ రాజుపేట గ్రామంలో కనుల పండుగగా శివపార్వతుల కళ్యాణం...



కోట నందూరు (అక్షర విజేత) : కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, తిమ్మరాజుపేట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం కనుల పండుగగా జరిగినది. ఆలయ అర్చకుడు కోటమర్తి శ్రీరామచంద్రమూర్తి మంత్రోచ్చారణల మధ్య పైల వెంకటరమణ, దేవి శ్రీ దంపతులచే కళ్యాణ తంతు భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజల మధ్య స్వామి సన్నిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మరియు అర్చకుడు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ గ్రామంలో శివాలయం ప్రతిష్ఠించిన దగ్గర నుండి ఇది మూడవ కార్తీకమాసం అని, ప్రతి సంవత్సరము కార్తీక పౌర్ణమి రోజు శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిపిస్తామని తెలియజేశారు. కార్తీకమాసంలో ప్రతిరోజు సాయంత్రం హరి భజనా కార్యక్రమాలు ఉంటాయని, ఈరోజు మధ్యాహ్నం ఊరేగింపు సాయంత్రం జ్వాలాతోరణం కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమాలు



తిమ్మరాజుపేట, కొత్తూరు గ్రామ ప్రజలు సహాయ సహకారములతో జరిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకటరమణ, బర్ల నరసింహమూర్తి, బర్ల మరిణియ్య, బర్ల అప్పలరాజు, పంపనబోయిన స్వామి, పంపనబోయిన కళ్యాణ్ గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి.

### ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.



రామకుప్పం. (అక్షర విజేత) : తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు బలపరిచిన అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు సమిష్టితో కృషి చేయాలని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ ,కుప్పం డెవలప్మెంట్ అథారిటీ అఫీషియల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం అయిన రామకుప్పం సుబ్రమణ్య స్వామి ఆలయ సమీపాన నిర్వహించిన రామకుప్పం మరియు మనీంద్రం గ్రామపంచాయతీల సమన్వయ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలని మరియు నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్దేశించిన అన్ని కార్యక్రమాలలో నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని పరస్పరం సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో నియోజకవర్గ అభివృద్ధితోపాటు రామకుప్పం మండలానికి విమానాశ్రయం నూతన పరిశ్రమలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని వాటిని ప్రజల వద్దకు తెలియజేసే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలియజేశారు, నాయకులు కార్యకర్తలుకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కార్యకర్తల త్యాగాలవలనే నేడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్న సంగతిని గుర్తించుకోవాలని తెలియజేశారు. గతంలో లాగా కాకుండా ప్రస్తుతం నారా లోకేష్ గారి సారధ్యంలో పార్టీ అనేక నూతన కార్యక్రమాలకి శ్రీకారం చుట్టిందని పార్టీ ఆదేశాలను ఎవరు పాటించకపోయిన ఆచరించకపోయిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ మునస్వామి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పట్రా నారాయణ, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, నర్సింహులు, ముఖ్య నేతలు సీతాపతి ,చలపతి, రామమూర్తి ,రామకృష్ణప్ప, శ్రీరాములు రెడ్డి, రామలింగారెడ్డి, గంటలప్ప గౌడు, విశ్వనాథ్, మహమ్మద్ రఫీ, రఘు, మురళి, భూపతి, కామరాజ్ నాయక్, కృష్ణా నాయక్, విజయ్ కుమార్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, పద్మనాభరెడ్డి, నాగభూషణం, రవి రెడ్డి, నవీన్, భానుమూర్తి, జ్ఞాన శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు అలివేలు మంగమ్మ ,రవి ,శ్రీనివాసులు, అవినాష్ రెడ్డి, అల్లి శ్రీను, , ఆదిల్, చాంద్ బాషా,, దయ, చలం, మహిళా నేతలు గీతమ్మ, రాణమ్మ ,అరుణ, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సి.ఎం.రిలీఫ్ ఫండ్ లబ్ధి దారులకు చెక్కులు పంపిణీ



(అక్షర విజేత) :గోపాలపట్నం::సి.ఎం.సహాయనిది పేదలకు పెన్నిధి అని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు, నియోజకవర్గం పరిధిలోని 63,59,60,57 వార్డుల్లో బుధవారం సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కులను గణబాబు చేతులమీదుగా పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కొరకు అందిస్తున్న ఈ సిఎం రిలీఫ్ ఫండ్ ని సద్వినియోగం చేసుకోవాలని పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని అన్నారు,అలాగే ఈ చెక్కులను అందుకున్న లబ్దిదారులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి అంగా దుర్గా ప్రశాంతి,63 వ వార్డు కార్పోరేటర్ గల్లా చిన్నా,57 వ వార్డు అధ్యక్షులు పెంటకోట అజయ్,కార్పోరేటర్ ముర్రు వాణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 96 వ వార్డు లొ ఆక్రమణలు తొలగింపు



(అక్షర విజేత) : పెందుర్తి:: నగరంలో నానాటికి పెరిగిపోతున్న అక్రమణలపై రెవెన్యూ, జీవీఎంసీ శాఖలు సంయుక్తంగా ఉక్కు పాదం మోపాయి... వివరాల్లోకి వెళితే విశాఖ జిల్లా పెందుర్తి మండలం జీవీఎంసీ 96వ వార్డు సాయి నిరంజన్ కాలనీ నందు అధి కంగా రహదారి ఆక్రమణలు జరుగుతున్నాయి... ఇటీవల కోటిపల్లి పద్మ అనే మహిళ ఇక్కడి ఆక్రమణలపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన రెవెన్యూ జీవీఎంసీ వర్గాలు సంయుక్తంగా దాడులు నిర్వహించి యుద్ధ ప్రాతిపదికిన ఆక్రమణ తొలగించారు... ఈ దిశలో ఆక్రమణదారుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైనప్పటికీ తహసిల్దార్ వెంకట అప్పారావు,, జెడ్ సి శంకర్రావు ఏ మాత్రం వెనకాడకుండా ఆక్రమణలు తొలగించారు... ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ , రహదారులు,ప్రభుత్వ భూముల నందు ఆక్రమణలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు... ఎటువంటి ఆక్రమణ జరిగిన ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు... కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,, జీవీఎంసీ,,ఏసిపి రామలింగారెడ్డి,, టౌన్ ప్లానింగ్ సిబ్బంది,, శ్రీహరి,,, పాత్రుడు,, కిషోర్,,ఆనంద్,, వరలక్ష్మి,,యమున,,, రాకేష్,, తదితరులు పాల్గొన్నారు.

## మాధవరం గ్రామంలో సి.యం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన

### బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి



మంత్రాలయం (అక్షర విజేత) :మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో వడ్డే శారదమ్మ అనారోగ్యంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందారు వారికి సంబంధించిన మెడికల్ ఖర్చులకు సంబంధించి దాదాపు యాభై వేల రూపాయలు సి.యం రిలీఫ్ ఫండ్ ను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి , యువ నాయకులు క్రిష్ణ మోహన్ రెడ్డి వడ్డే శారదమ్మ భర్త కు చెక్కు ను అందజేశారు ఈ కార్యక్రమంలో నారాయణ, నర్సారెడ్డి, ఉమకాంత్, నరసింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన

### కోసిగి బిసి సీనియర్ నాయకులు నాడిగేని తాయన్న



మంత్రాలయం (అక్షర విజేత) : మంత్రాలయం నియోజకవర్గం కోసిగి టౌన్ సీనియర్ నాయకులు బిసి నేత మంత్రాలయం నియోజకవర్గం ఇన్ చార్జి రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అనుచరుడు నాడిగేని తాయన్న టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, సీనియర్ నాయకులు కొండగేని వీరారెడ్డి, పంపాపతి నాడిగేని వీరారెడ్డి, ఆర్లబండ రామాంజనేయులు, తెలుగు యువత నాడిగేని లక్ష్మీకాంత్, మహేష్,కోసిగయ్య,రామంజి తదితరులు పాల్గొన్నారు

## ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘం మండల కమిటీ ఎన్నిక



(అక్షర విజేత) : మెంటాడ: మండలంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల మండల కమిటీ ఎన్నిక సిఐటియు జిల్లా అధ్యక్షులు అప్పలసూరి ఆదేశాలతో ఈరోజు (బుధవారం) ఉపాధి హామీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఏకగ్రీవంగా మండల ఫీల్డ్ అసిస్టెంట్ సంఘ అధ్యక్షునిగా సువ్వాడ గౌర్నాయుడును ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షునిగా గొర్లె ఈశ్వరరావు, కోశాధికారిగా ఆర్లి రామారావు, కార్యవర్గ సభ్యులుగా లెంక పోలినాయుడు, రాజానలక్ష్మి ఏకగ్రీవంగా ఫీల్డ్ అసిస్టెంట్లు అంతా ఆమోదించి తీర్మానించడం అయినది. ఈ కార్యక్రమంలోమండల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు దశాబ్దాల కలను సాకారం చేసిన అమ్మాయిలు::మూల



(అక్షర విజేత) : విశాఖ బ్యూరో:: ఐదుదశాబ్దాల కళను భారతీయ క్రికెట్ మహిళామణులు ఎట్టకేలకు సాకారం చేయడం పట్లభారతీయ జనతాపార్టీ బీసీనేత మూల వెంకట్రావు హర్షం వెలిబుచ్చారు, అద్భుతమైన ప్రదర్శనతో ప్రపంచ కప్ సాధించి వారికి వారే సాటిగా నిలిచారని ప్రశంసించారు, 1973లో మన దేశంలో మహిళా క్రికెట్ సంఘం ఏర్పడిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్ పోటీలలో భారతీయ మహిళల ప్రస్థానం ప్రారంభమైందని, వరుసగా రెండు సార్లు అండర్-19 అమ్మాయిల జట్టు నెగ్గడం, తాజాగా సీనియర్ జట్టు విజయం సాధించడం, మహిళా క్రికెట్ కు దేశంలో బలమైన పునాది పడినట్లుగా ఆయన వెల్లడించారు, ప్రపంచ కప్ లో వరుసగా మూడు పరాజయాలతో డీలా పడిన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో అమోల్ మజుందార్ మెంటార్ గా అందించిన ప్రోత్సహం ఆటగాళ్ళ మానసిక దృఢత్వాన్ని బలంగా పెంచిందని వెల్లడించారు,కడప జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ళ శ్రీ చరణి, ప్రపంచ కప్పులో 14 వికెట్లు తీసి నాలుగో స్థానంలో నిలబడటం ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకు వచ్చిందన్నారు,దీప్తి శర్మ, హర్మన్ ప్రీతికౌర్ కెప్టెన్సీ ఇలా అందరి సమిష్టి కృషి భారత జట్టును జగజ్జేతగా నిలిపిందన్నారు, జట్టులో సగం మంది దిగువ మధ్య తరగతి వారేనని తెలిపారు, శ్రీ చరణి తండ్రి చిన్న ఉద్యోగి, గ్రామీణ నేపథ్యం నుండి కెప్టెన్ గా హర్మన్ ప్రీతి ఎదిగారన్నారు,పోలీస్ కానిస్టేబుల్ కుమార్తె క్రాంతి గౌడ్, మూడేళ్ల వయస్సులో తండ్రిని కోల్పోయిన, ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న రేణుక లాంటి వారంతా కష్టాలను ఎదురొడ్డి నిలిచినారన్నారు,వీరంతా కోచ్ లు కుటుంబ సభ్యులు దాతల ప్రోత్సాహంతో రాణిస్తున్నారు తప్ప ప్రభుత్వం నుండి సరైన ప్రోత్సాహం ఆర్థిక తోడ్పాటు అందలేదని పేర్కొన్నారు,ఇప్పటికైనా ప్రభుత్వాలు క్రీడాకారులను ప్రోత్సాహించి వారు రాణించడానికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు, క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుచేసి, క్రీడాకారులు క్రీడలపై ప్రశాంతంగా దృష్టి సారించి, వారు విజయాలు సాధించేలా చర్యలు చేపట్టాలని కోరారు, హర్మన్ నేతృత్వంలో జగజ్జేతగా నిలిచిన టీమిండియా ఆకాశంలో సగం... అన్నింటా సగం.. అన్న స్ఫూర్తితో అమ్మయిలు క్రికెట్ సహా అన్ని రంగాల్లోనూ స్వర్ణ దీపికలై వెలుగొందాలని మూల వెంకటరావు ఆకాంక్షించారు.

## అంబేద్కర్ భవన నిర్మాణ స్థలం విషయంలో అధికారులు నిర్లక్ష్యం వద్దు అంటున్న

### దళిత బహుజన జేఏసీ కన్వీనర్ నరసప్ప .సుమల చార్లెస్. చైర్మన్ గడ్డం నాగేంద్ర



అక్షర విజేత (అక్షర విజేత) :ఏళ్ల తరబడి నిర్మాణానికి నోచుకోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణం విషయంలో అధికారులు సవితి ప్రేమ వీడి తక్షణమే ఎస్సీ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చే విధంగా భవనిర్మాణ పనులను పూనుకోవాలని అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ దళిత బహుజన జెఏసి కన్వీనర్ నరసప్ప సుమల చార్లెస్లు మరియు దళిత బహుజన జేఏసీ చైర్మన్ గడ్డం నాగేంద్ర మండిపడ్డారు ఈ సందర్భంగా ఎమ్మిగనూరు డిటి వీరేంద్ర గౌడ్ కు రిప్రజెంటేషన్ ఇస్తూ.. నాయకులు మాట్లాడుతూ ఆ స్థలంలో బౌండరీ ఏర్పాటు చేయాలన్నారు, అక్కడ రేకుల షెడ్లు వేసుకొని ఐరన్ ప్లాట్ లను నడుపుతున్న నిర్వాహకులు ప్రైవేటు వ్యక్తులకు రెంట్లు ఇస్తున్నారని పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయాన్నారు, తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని ఆ రెంటు వసూలు చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకొవాలన్నారు, స్థల నిర్మాణ విషయంలో కాలయాపన చేస్తే రాడికల్ ఉద్యమాలకు పూనుకుంటామని దాన్ని ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కీర్తన సింగ్, భీమన్న, ప్రసన్న, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలోని పలు జిల్లాల్లో ఏసీబీ అధికారుల ఆకస్మిక దాడులు.. వణికిపోతున్న ఆ అధికారులు




విశాఖపట్నం (అక్షర విజేత) : ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో ఏసీబీ అధికారులు దాడులు చేస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై వచ్చిన పలు ఫిర్యాదుల నేపథ్యంలో మొత్తం 120పైగా ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు దాడులు కొనసాగుతున్నాయి విశాఖ, అన్నమయ్య, కోనసీమ, ఏలూరుతో పాటు పలు జిల్లాల్లో ఏకకాలంలో ఏసీబీ దాడులు జరుగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి ఆరోపణలు రావడంతో ఏసీబీ ఆకస్మిక దాడులు చేస్తోంది. కార్యాలయంలోకి బయట వ్యక్తులను అనుమతించకుండా ఏసీబీ అధికారులు గేట్లు వేసి సోదాలు చేస్తున్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగానే ఈ దాడులు చేస్తున్నామని ఏసీబీ అధికారులు అంటున్నారు. తమ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను తనిఖీ చేస్తున్నామని ఏసీబీ డీఎస్పీ సుబ్బారావు చెబుతున్నారు. మధురవాడ, పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనూ ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. నెల్లూరులోని స్టోన్ హౌస్ పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ ఆకస్మిక దాడులు చేస్తోంది. ఏసీబీ అధికారులు ఆ కార్యాలయానికి తలుపులు వేసి పలు రికార్డులను పరిశీలిస్తున్నారు.

## భోగాపురం విమానాశ్రయ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



విశాఖపట్నం (అక్షర విజేత) :ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిన్న ఈ ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు 91.7 శాతం పనులు పూర్తయ్యాయని, 2026 జూన్ నాటికి విమానాశ్రయాన్ని పూర్తి చేసి దేశానికి అంకితం చేయడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి ప్రధాన టెర్మినల్ భవనం, అరైవల్-డిపార్చర్ జోన్లు, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సిస్టమ్ వంటి కీలక నిర్మాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విమానాశ్రయ డిజైన్‌లో ఉత్తరాంధ్ర ప్రాంత సాంస్కృతిక వైభవం, ప్రత్యేకత ప్రతిబింబించేలా మార్పులు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం, నిర్మాణ బాధ్యతలు చేపట్టిన జీఎంఆర్, ఎల్%oడ%టీ సంస్థల ప్రతినిధులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగిలిన పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ప్రతి అంశంలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలను పాటించాలని కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల దార్శనిక నాయకత్వంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామని రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే, ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, పర్యాటక రంగాలకు ఒక ప్రధాన చోదక శక్తిగా మారుతుందని ఆయన అన్నారు.ఈ పర్యటనలో మంత్రి వెంట విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు, జిల్లా అధికారులు, జీఎంఆర్, ఎల్అండ్‌టీ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

## బోద్ధవరం మరియు బీమవరపుకోట రెవెన్యూ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం......



కోట నందూరు (అక్షర విజేత) : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం బొద్దవరం మరియు భీమవరపుకోట రెవిన్యూ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుని ఆత్మ బిటి ఎం బాబూరావు మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులు అందరూ అదికంగా ఎరువులు వాడటం వలన ఆకుముడత పురుగు ఎక్కువగా వచ్చిందని చెప్పారు. వరిలో ఆకుముడత తెగులు నివారణకు ఇండెక్స కార్బ్ 14.5% %వా.జ% మందును స్ప్రే చెయ్యమని చెప్పటం జరిగింది .అలాగే మాగుడు తెగులు మరియు మానిపండు తెగులు వ్యాప్తి నివారించడానికి ఎకరాకు 200 మి.లీ. ప్రోపికోనాజోల్ పిచికారీ చేయాలి. అలాగే వ్యవసాయ విస్తరణ అధికారి పి.జగ్గప్పారావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పంట నమోదు చెయ్యటం జరిగింది కావున రైతులందరూ రైతు సేవా క్రేంద్రం కు వచ్చి మీ పంట నమోదు అయిందో లేదో చూసుకోవాలి అని చెప్పడం జరిగింది. ఒక వేళ పంట నమోదు జరగని యడల ఈ రెండు రోజులలో చేయించుకోవాలని చెప్పడం జరిగింది.అలాగే తర్పలిన్స్(బరకాలు) 50% సబ్సిడీ లో వస్తున్నాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సురేష్ ,వీఏఏ బ్రహ్మానాయుడు మరియు గ్రామ నాయకులు కొండయ్యనాయిడు మరియు రైతులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్




శేర్లింగంపల్లి : 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లోని అపోస్టోలిక్ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశానికి ముఖ్యఅతిధిగా డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు హాజరై సభలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ క్రిస్టియన్ ఫెలోషిప్ సమావేశంలో పాస్టర్స్ అందరిని ఒకే వేదికమీద కలవడం ఆనందంగా ఉందని అన్నారు. విచ్చేసిన పాస్టర్లకు, సమావేశాన్ని ఏర్పాటుచేసిన నిర్వహికులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోశెట్టిగౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, పాస్టర్స్ శామ్యూల్ కోకిల, ఆర్.డి ప్రసాద్, టి.ఆర్.రాజు, ఎమ్. సత్యరాజు, నాగభూషణం, దేవదాస్, శామ్యూల్, ముకేశ్, కమలాకర్, జెర్మయ్య, నూతనబాబు, జాన్ ఆంథోనీ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు..

# రేంవత్ రెడ్డితోనే సాధ్యం

జూబ్లీహిల్స్ఉప ఎన్నికలోనూ.. బీఆర్ఎస్ కు ప్రజలు మరోసారి బుద్ది చెప్పుతారు

ఎన్నికల ప్రచారంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు



నాగర్ కర్నూల్/ : పెద్దకొత్తపల్లి:ప్రజల అకాంక్షలను అనుగుణంగా సీయం రేవంత్ రెడ్డి పరిపాలన కోనసాగిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కోనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మరియు పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తో పాటు కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉప ఎన్నికపై ప్రత్యేక దృష్టి సారించిన జూపల్లి... కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎర్రగడ్డ డివిజన్ లో బోరబండలోని సాయిబాబా నగర్ లో బుధవారం నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వృద్దులను, మహిళలను అప్యాయంగా పలుకరిస్తూ... అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ... హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎన్ని ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు పగటి కలలు కంటున్నారని, కేటీఆర్ కు కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు లేదని, అడ్డగోలుగా రాష్ట్రాన్ని నిలువునా దోచుకుని బాకీ కార్డు పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేసిన కేసీఆర్ కుటుంబమే రౌడీ కుటుంబమని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తే.. పునీతులా.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో ఉంటే రౌడీ షీటర్లు అంటారా అని నిలదీశారు. దోచుకున్న డబ్బుతో విచ్చలవిడిగా ఎ న్నికల్లో ఖర్చు చేస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజా వ్యతిరేఖ బీఆర్ఎస్ పార్టీని అడుగడుగునా నిలదీయాలని కోరారు. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు.

# 50 ఏళ్ల అమరత్వాన్ని ఎత్తి పడదాం.



: అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం. పి.డి.ఎస్.యూ నిర్మాత ఉస్మానియా కొదమ సింహం జంపాల చంద్రశేఖర ప్రసాద్, సిపిఐ (ఎం-ఎల్) రాష్ట్ర నాయకులు, మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్య ల 50వ వర్ధంతి సందర్భంగా, నవంబర్ 5 నుండి 11 వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభల పిలుపులో భాగంగా పిడియస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం అధ్వర్యంలో ఈరోజు ఇల్లందు మండలం బొజ్జయిగూడెం గ్రామ శివారు కామ్రేడ్ ఎన్ఆర్, కా.. జెసిఎస్ లు అమరత్వం పొందిన చోట ( నాటి చీకటి గండ్ల అడవి నేడు కొత్త ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారి) వారిని స్మరిస్తూ విప్లవ జోహార్లు అర్పిస్తూ బిగి పిడికిలి జెండాను జిల్లా అధ్యక్షుడు వి విజయ్ ఎగురవేశారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి జిల్లా ప్రధాన కార్యదర్శి జే గణేష్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు బి. చందు. సాయికుమార్. అరుణ్. సంతోష్. గణేష్. చరణ్. తదితరులు పాల్గొన్నారు.

# జంగపెల్లి లో లో లెవెల్ కల్వర్టుపై కుంగిన లారీ



: గన్నేరువరం,నవంబర్ 5 (రమేష్ రిపోర్టర్):- కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం జంగాపల్లి దారిలో ఉన్న లో లెవల్ కల్వర్టుపై వెళుతున్న లారీ వివరాల్లోకి వెళితే గన్నేరువరం మండలం గోపాలపురం డిసిఎంఎస్ కు చెందిన వడ్ల బ్యాగు లోడుతో వెళుతున్న లారీ లెవెల్ కల్వర్టుపై కుంగింది. ఈ కల్వర్టుపై నిత్యం పలు వాహనాలు వెళ్తాయి పట్టించుకోని అధికారులు గన్నేరువరం టు పొత్తురు వరకు డబుల్ రోడ్డు సాంక్షన్ అయినప్పటికీ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోని వైనం ఈ రోడ్డు గుంట ప్రయాణికులు ప్రయాణించాలంటే అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని వెళుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా ఈ రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించాలని గన్నేరువరం మండల ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు న్యాయం చేయండి అంటూ కలెక్టర్ కు వినతిపత్రం



గోపాలపట్నం:: **(అక్షర విజేత) :** నూతనంగా ఏర్పాటు చేస్తున్న రైల్వే లైనులకు రైల్వే సేకరించిన భూముల్లో కొత్తపాలెం శివారు ప్రాంతంలో స్థానిక రైతుల భూములు కూడా ఉండటంతొ మాకు న్యాయం చేయవలసిందిగా స్థానిక రైతులు ఎమ్మెల్యే గణబాబు కలిసారు,ఈ నేపథ్యంలో గణబాబు ఆద్వర్యంలో స్థానిక రైతులు, భూములను కోల్పోయిన వారు జిల్లా కలెక్టర్ హరీంధర్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు, కార్యక్రమంలో 89 వ వార్డు కార్పోరేటర్ దాడి వెంకట రమేష్, వార్డు అధ్యక్షులు, కొత్తపాలెం పిఎసిఎస్ చైర్మన్ బొడ్డేటి విజయ్ కుమార్, ప్రముఖ లాయర్ దొడ్డి చంద్రశేఖర్, దాడి సుందర్రావు,కాళ్ల క్రిష్ణ,రాపేటి నర్సింగరావు,బొడ్డేటి రామకృష్ణ,దాడి కనక మహాలక్ష్మి,దాడి శివ అప్పారావు,బొడ్డేటి మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# అల్పైరుగని పోరాటం ఫలించింది

## సుభాష్ నగర్ స్టీల్ బ్రిడ్జ్ పనులకు శ్రీకారం



కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సుభాష్ నగర్ పైప్‌లైన్ రోడ్‌పై ఇరుకు బ్రిడ్జి కారణంగా రెండు దశాబ్దాలుగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ప్రతి ఎన్నికల సమయంలో ప్రజా మోసంగా ఉపయోగించుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, 2018లో రెండు కోట్ల నిధులతో పనులు ప్రారంభమవుతాయని చెప్పి ప్రజల నుండి ఓట్లు సేకరించారు. తరువాత 2022లో కింద 56 కోట్ల రూపాయల నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కానివ్వలేదు. ప్రజల సమస్యను నిర్లక్ష్యం చేసిన అధికారులపై మరియు ప్రజా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆకుల సతీష్ టీం ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మరియు కాలనీ వాసులు గత సంవత్సరం నుండి అనేక సార్లు స్టీల్ బ్రిడ్జ్ వద్ద ధర్నాలు, కుత్బుల్లాపూర్ సర్కిల్ ఆఫీసు ముందు ముట్టడులు, అలాగే కమిషనర్ మరియు ఏస్. ఆర్.డీ.పీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి పలు ఫిర్యాదులు సమర్పించారు. వారి నిరంతర పోరాటం ఫలితంగా 03-11-2025 న జిహెచ్ఎంసి అధికారులు స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభించడం ఒక ప్రజా విజయంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ...రెండు సార్లు అధికారంలో ఉన్నా, నిధులు ఉన్నా, ప్రజల కోసం పనులు చేయలేకపోయిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టారు. కానీ, మా నిరంతర పోరాటం వల్లే ఈ రోజు పనులు ప్రారంభమయ్యా యి. ప్రజా సమస్యల పరిష్కారాని కి మేము ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి ఉంటాం. భవిష్యత్తులో ప్రజలు తమ సమస్యలను మా దృష్టికి తీసుకురావడమే కాకుండా, మాతో కలిసి నడిస్తే వాటిని త్వరగా పరిష్కరిస్తాం అని తెలిపారు.ఇంకా వారు ట్రాఫిక్ డైవర్షన్ రోడ్లలో వీధి లైట్లు ఏర్పాటు చేయడం, గుంతలు పూడ్చడం, అలాగే స్టీల్ బ్రిడ్జ్ పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత సమయానికి పూర్తిచే యాలని మున్సిపల్ అధికారు లను కోరారు.ఈ కార్యక్రమంలో కంది శ్రీరాములు, నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, భీమ్ రాజు, చందు, లక్ష్మీపతి రాజు, వేముల రమేష్, మనీష్ సరోజ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రమాద కరం గా ఉన్న రామాపూర్

## బీటీ రోడ్డును బాగు చేయరా..?



కొల్లాపూర్, : యస్.పి. మల్లికార్జున సాగర్). కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము (మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం) లోని గ్రామాలలోని బీటీ రోడ్లు గుంతలు మయమై వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగజేస్తూ ప్రమాదాలకు హేతువుతూ నరకానికి నఖల్ గా మారిన రోడ్లను బాగు చేయడానికి సంబంధిత అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని, దీనిని కొల్లాపూర్ కు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రి గా ప్రాతినిధ్యం వహిస్తున్న జూపల్లి కృష్ణారావు ఏమాత్రం పట్టించు కోవడం లేదని వివిధ గ్రామాల ప్రజలు ఆ రోడ్ల గుండా వెళుతున్న వాహనదారులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల ఇక్కట్ల ప్రమాదాల పట్ల ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం నుండి పెబ్బేరు వెళ్లే దారి లో రామాపురం గ్రామ బస్టాండ్ కూడలి , జమ్మి చెట్టు దగ్గర బీటీ రోడ్డు గుంతలు పడి, అట్టి గుంతలలో వర్షపు నీర నిలిచి నీటి అడుగున ఎక్కడ గోతులు ఉన్నాయో తెలుసుకోలేక నిత్యం అట్టి రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రయాణికులకు, వాహనదారులకు ప్రమాద కరం పొంచి ఉన్నా ఆర్ అండ్ బి అధికారులు, రవాణా శాఖ అధికారులు కొల్లాపూర్ ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని గుంతలు పడి పాడైపోయిన బీటి రోడ్డు స్థానం లో సీసీ రోడ్డు వేయించి ఈ రోడ్డు పై నిత్యం తిరిగే ప్రయాణికులకు, వాహనాలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని రామాపురం గ్రామ నివాసి, సామాజిక సేవా నాయకులు ఆకునమోని చంద్రయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. రామాపురం గ్రామం లో దెబ్బతిని బూతులు ఏర్పడి గోతులలో వర్షపు నీరు నిలిచి ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి నీ ఆయన బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా ఆకునమోని చంద్రయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ప్రతిరోజు ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాల వలన ఎంతోమంది ప్రమాదాలకు గురి అవుతూ మృత్యువాత పడుతున్న సంఘటనలు ప్రతినిత్యం మనకు కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నప్పటికీ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ఆ పూట కి పక్షతాపాన్ని సంతాపాలను వ్యక్తం చేసి మృతుల కుటుంబాలకు నాలుగు, ఐదులక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటిస్తూ చేతులు దులుపుకుంటున్నారే గాని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు దెబ్బతిన్న రోడ్లను బాగు చేయడం కు ముందు జాగ్రత్తలు తీసుకోవడం లో పూర్తిగా విఫలమవుతున్నారు అనేది వాస్తవం అని ఆయన విమర్శించారు. కొల్లాపూర్ శాసనసభ్యులు, మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంపు కార్యాలయానికి కూత వేటు దూరం లో ఉన్న రామాపురం గ్రామ బస్టాండ్ కూడలి మరియు జమ్మి చెట్టు దగ్గర బీటీ రోడ్డుపై ఉన్న ఈ గుంతలను ప్రతినిత్యం వారు ఇటు గా వెళుతున్నప్పుడు గమనిస్తున్నప్పటికీ ఈ బీటీ రోడ్డు గుంతలు పడి ఉన్న స్థానం లో సీసీ రోడ్డు నిర్మాణం చేసి ప్రమాదాలను అరికట్టాలని ఆలోచన మంత్రి కి రాకపోవడం అత్యంత శోచనీయం దుర దృష్టకరం అని ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఇక్కట్లను పట్టించుకోని ఇలాంటి నాయకులను మనము ఎన్నుకున్నదని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు ఈ రహదారి గుండా వెళ్లే ప్రయాణికులు వాహనదారులు నిత్యం తమ బాధలను ఇక్కట్లను వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా స ఆర్ అండ్ బి అధికారులు, రవాణా శాఖ అధికారులు, ముఖ్యం గా కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించి గుంతలు పడి ప్రమాదాలకు కారణము అవుతున్న రామాపూర్ గ్రామంలో దెబ్బతిన్న బీటి రోడ్డు స్థానం లో సీసీ రోడ్డు నిర్మాణం చేసి ఈ రోడ్డుపై ప్రయాణం చేసే ప్రయాణికులకు, వాహనదారులకు ఎదురయ్యే ప్రమాదాలను ఇక్కట్లను నివారించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆకునమోని చంద్రయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# జెసిఎస్ ప్రసాద్, నీలం రామచంద్రయ్యల అమరత్వం సమసమాజాన్ని ఆకాంక్షించింది.



: ఇల్లందు శాస్త్రీయ విద్య ద్వారానే సమ సమాజం సిద్ధిస్తుంది. కాంపాటి పృథ్వీ పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చీకటి గండ్ల అడవిలో జే సి ఎస్ ప్రసాద్,నీలం రామచంద్రయ్య లకు పూలమాలలతో పి డి యస్ యూ ఘన నివాళి విప్లవకారులను నిర్ధాక్షణంగా చంపివేసి బూటకపు ఎన్కౌంటర్ల కట్టు కథలు అల్లారని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ ,అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న అన్నారు. బుధవారం పిడిఎస్యు ఆధ్వర్యంలో జేసిఎస్ ప్రసాద్,నీలం రామచంద్రయ్య లు అమరత్వం చెందిన చీకటి గండ్ల అడవిలో తాత్కాలిక స్థూపాన్ని ఏర్పాటు చేసి పూలమాలలతో నివాళులర్పించారు. బిగిపిడికిలి జెండాను పి డి యస్ యూ జిల్లా నాయకులు గంగాధర గణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా నాయకులు తరుణ్ అధ్యక్షత వహించగా కాంపాటి పృథ్వీ బుర్ర వెంకన్న, అజ్మీర బిచ్చ, యాకూబ్ షావలి మాట్లాడుతూ విద్య లేకుండా ఈ దేశ పీడిత వర్గాలకు విముక్తి తెలియదని, సమాన విద్య లేనిదే సమసమాజం సాధ్యం రాదని కానీ పాలక ప్రభుత్వాలు పేద మధ్యతరగతి వర్గాలకు విద్యను దూరం చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యా కేంద్రీకరణ కార్పొరేట్ ఈకరణ కాసాయికరణలను వేగవంతం చేయడానికి జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి భారతీయ విజ్ఞాన వ్యవస్థ పేరు తో హిందుత్వ భావాలను పాఠ్యాంశాలలో చేర్చి డార్లింగ్ జీవపరిణామ సిద్ధాంతాన్ని పెరిగే టేబుల్స్ లాంటి తొలగించి శాస్త్రీయ దృక్పథాన్ని లేకుండా చేస్తూ కులాల పేరుతో,మతాల పేరుతో సమాజాన్ని విచ్ఛిన్నం చేసి దేశ సంపదను కొద్దిమంది సంపన్నుల చేతిలో పెట్టి వారికి అనుకూలమైన విద్యా విధాన రూపకల్పనను తయారు చేస్తున్నారని అన్నారు. ఈ కారణాలతోనే పాఠశాలలో విద్యా ప్రమాణాలు లేకుండా, పేద ప్రజలకు నాణ్యమైన విద్య దొరకకుండా ఆనక ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని అన్నారు. 50 ఏళ్ల క్రితం ఈ సమాజం మారాలని ప్రాణాలర్పించిన విద్యార్థి అమరవీరుల స్ఫూర్తిని కొనసాగించేందుకు నేటి తరం విద్యార్థులు ప్రభుత్వ వైఫల్యాలను ప్రభుత్వ విధానాలను అడుగడుగునా ప్రశ్నిస్తూ విద్యార్థి పోరాటాలను మునుముందుకు తీసుకపోవాలని వారు పిలుపునిచ్చారు. నేటి నుండి నవంబర్ 11 వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను జరుపుకోవాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ నాయకులు బుర్ర వీరభద్రం, శ్రావణి,వనజ,తబిత, మహేష్ నాగరాజు,సారయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు బుర్ర రాఘవులు పాయం వెంకన్న,మల్లెల వెంకటేశ్వర్లు,వెలుగు శాంతారావు,దేవా తదితరులు పాల్గొన్నారు. విప్లవాభి వందనాలతో... గంగాధర గణేష్ పి డి యస్ యూ జిల్లా నాయకులు

# మోదీ ప్రభుత్వంలో క్రీడలకు ఊతం లభించింది:

## భారత మహిళా క్రికెట్కు చారిత్రక క్షణం:




రామకుప్పం. **(అక్షర విజేత) :** భారత మహిళా జట్టు చరిత్ర సృష్టించింది. 2025 మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి, 52 ఏళ్ల టోర్నమెంట్ చరిత్రలో తొలిసారి టైటిల్ను ఎగురవేసింది టీం ఇండియా, ఈ విజయం కేవలం ట్రోఫీ గురించి కాదు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత మహిళా క్రికెట్ జట్టును అభినందిస్తూ తన సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ' ఎక్స్'లో ఇలా రాశారు: ఐసిసి ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ 2025 ఫైనల్లో భారత జట్టుకు అద్భుతమైన విజయం! ఫైనల్లో వారి ప్రదర్శన అసాధారణ నైపుణ్యం మరియు ఆత్మవిశ్వాసంతో నిండి ఉంది. టోర్నమెంట్ అంతటా, వారు అద్భుతమైన జట్టుకృషిని మరియు దృఢ సంకల్పాన్ని ప్రదర్శించారు, మా క్రీడాకారులకు హృదయపూర్వక అభినందనలు, ఈ చారిత్రాత్మక విజయం భవిష్యత్ చాంపియన్లు క్రీడలలో పాల్గొనడానికి స్ఫూర్తినిస్తుంది,"ప్రపంచ కప్ లో భారత మహిళా క్రికెట్ జట్టు ఆధిపత్యం, విధానాలు నిర్ణయాత్మకమైనప్పుడు, ఫలితాలు కూడా అంతే ప్రతిఫలదాయకంగా ఉంటాయని మరోసారి నిరూపించింది. క్రీడలను ప్రోత్సహించడానికి మోడీ ప్రభుత్వం తీసుకున్న సానుకూల చర్యలు ఇప్పుడు స్పష్టంగా ప్రభావవంతమైన ఫలితాలను ఇస్తున్నాయి. సమాన వేతనం - సమాన గుర్తింపు: పరివర్తనాత్మక ఫలితాలు:హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో, భారతదేశం దక్షిణాఫ్రికాను ఓడించి ప్రపంచ కప్పు ఎగరవేసింది. ఈ విజయం తర్వాత, బీసీసీఐ మహిళల జట్టుకు ?51 కోట్ల నగదు బహుమతిని ప్రకటించింది. ఈ టైటిల్ గెలుచుకున్నందుకు భారత మహిళా జట్టు దాదాపు 41.77 కోట్ల ప్రైజ్ మనీని అందుకుంది, ఇది మునుపటి కంటే నాలుగు రెట్లు ఎక్కువ, బీసీసీఐ అదనంగా ?51 కోట్ల రివార్డును అందించడం ఈ విజయాన్ని మరింత చారిత్రాత్మకంగా మార్చింది. కోచింగ్ సౌకర్యాలు, సహాయక సిబ్బంది, శిక్షణ మరియు విశ్లేషణ వ్యవస్థలను మెరుగుపరచడం ద్వారా మహిళల క్రికెట్ను ప్రోత్సహించడంలో బీసీసీఐ గణనీయమైన పాత్ర పోషించింది. భారతదేశంలో మహిళా క్రికెటర్ల జీతాలు పెరగడమే కాకుండా, ఐసీసీ మహిళల టోర్నమెంట్ ప్రైజ్ మనీ కూడా పురుషుల టోర్నమెంట్ల కంటే ఎక్కువగా ఉంది.అక్టోబర్ 2022లో, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీ సీఐ) తన 15వ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పురుషులు మరియు మహిళా క్రికెటర్లు ఇద్దరికీ సమాన మ్యాచ్ ఫీజులను ప్రవేశపెట్టడం ద్వారా సాహసోపేతమైన అడుగు వేసింది. భారతదేశంలో మహిళా క్రీడాకారులు తమ పురుష సహచరుల మాదిరిగానే మ్యాచ్ ఫీజులను పొందడం ఇదే తొలిసారి అని చారిత్రాత్మక నిర్ణయం, ఈ వేతన పెరుగుదల చాలా మంది మహిళా క్రీడాకారులు క్రికెట్ను పూర్తికాల వృత్తిగా తీసుకోవడానికి ప్రోత్సహించింది.ఈ చర్య ప్రపంచవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది. బీసీసీఐ ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని క్రికెట్ బోర్డులలో ఒకటిగా చేసింది. కేవలం సమాన వేతనాన్ని చర్చించడమే కాకుండా, వాస్తవానికి అమలు చేస్తుంది, ఇది నిజమైన గేమ్-ఛేంజర్.ఈ పరివర్తన ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలోని దీర్ఘకాలిక, బాగా ప్రణాళికాబద్ధమైన దార్శనికతను ప్రతిబింబిస్తుంది, అథ్లెట్ల నిశ్చితార్థం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెరిగిన బడ్జెట్లు మరియు కేంద్రీకృత చొరవలను మిళితం చేస్తుంది. నేడు, క్రీడలు భారతదేశ వృద్ధి కథలో థలో అంతర్భాగంగా ఉన్నాయి, ఆశ, ఐక్యత మరియు ప్రపంచ పురోగతిని సూచిస్తాయి. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో, గత 11 సంవత్సరాలుగా భారతదేశ క్రీడా పర్యావరణ వ్యవస్థ పూర్తిగా మారిపోయింది, దేశీయంగా మరియు ప్రపంచవ్యాప్తంగా క్రీడలలో దేశం యొక్క ప్రయాణం ఇప్పుడు స్థిరమైన, కొలవగల ఫలితాలను ఉత్పత్తి చేస్తోంది, భారతదేశాన్ని ప్రపంచ క్రీడా నైపుణ్యం వైపు నడిపించడానికి సిద్ధంగా ఉన్న కొత్త, ఆత్మవిశ్వాసం కలిగిన అథ్లెట్ల తరం ఉద్భవిస్తోంది.

# అవగాహనతోనే అందలం!



భారతీయ బాలికల్లో నెలసరి కాలం.. ఇప్పటికీ అనేక అనుమానాలు, అపోహలతోనే గడుస్తున్నది. దాదాపు 88 శాతం టీనేజీ అమ్మాయిలకు రుతుస్రావం గురించి సరైన అవగాహన లేదని ఇటీవలి ఓ సర్వేలో తేలింది. ఫలితంగా వేల సంఖ్యలో ఆడపిల్లలు.. నెలలో వారంపాటు చదువుకు దూరంకావాల్సి వస్తున్నది. ఇది వారి పురోగతికి అడ్డంకిగా మారుతూ.. భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నది. వారి కలలను దూరం చేస్తున్నది. చైల్డ్ రైట్స్ అండ్ యూ నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజూ 80 కోట్ల మంది బాలికలు, మహిళలు 'రుతుస్రావం' పొందుతున్నారు. వీరిలో 50కోట్ల మందికి.. నెలసరిపై సరైన అవగాహన ఉండటంలేదు. ఈ సందర్భంగా పరిశుభ్రత పాటించే సౌకర్యాలు కూడా లేవు. చాలామందికి 'రుతుస్రావం' రోజుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కనీస అవగాహన కూడా ఉండటం లేదు. భారత్ విషయానికి వస్తే.. దాదాపు 23 శాతం మంది బాలికలు.. నెలసరి సమయంలో పాఠశాలలకు గైర్హాజరు అవుతున్నారట. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తున్నది. ఈ క్రమంలో కౌమారదశలో ఉన్న బాలికల్లో రుతుస్రావం గురించిన విద్యను అందించాల్సిన అవసరం ఉన్నది. ఈ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? పరిశుభ్రతను ఎలా పాటించాలి అనే విషయాల గురించి అవగాహన కల్పించాలి. నెలసరి అనేది తమ శరీరానికి అవమానకరమైనది కాదనే విషయం ప్రతి బాలికా తెలుసుకోవాలి. పునరుత్పత్తిలో కీలకంగా ఉంటూ.. తమకు గర్వాన్ని తీసుకొస్తుందనే సంగతిని గుర్తెరగాలి. అప్పుడే.. బాలికలకు సాధికారత, సమానత్వంతోపాటు గౌరవం కూడా దక్కుతుంది. నెలసరి గురించిన సరైన అవగాహన ఉన్నప్పుడే.. పీరియడ్స్ టైమ్‌లోనూ ప్రతి ఆడపిల్లా భయపడకుండా పాఠశాలకు వెళ్తుంది.

## ఒక విముక్తి మార్గం..

బాలికల్లో రుతుక్రమ ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం.. వారిని ప్రతికూల వాతావరణంలోకి తోసేస్తుంది. నెలసరి ఆరోగ్య అక్షరాస్యత.. వారికి ప్రాథమిక సమాచారం కన్నా ఎక్కువ. చాలామందికి ఒకరకమైన విముక్తి మార్గం కూడా! ఇది ఆడపిల్లల ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. రుతుక్రమ ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ద్వారా బాలికలు తమ ఆరోగ్యంపట్ల మరింత ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. తమ రుతుచక్రాలను సమర్థంగా నిర్వహించడాన్ని అర్థం చేసుకుంటారు. అదే సమయంలో ఏదైనా వైద్య సహాయం అవసరమయ్యే లక్షణాలను గుర్తించి, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలూ రాకుండా చికిత్స తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ విషయంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతోపాటు అబ్బాయిలకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే 'నెలసరి' అవమానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో వారుకూడా భాగస్వాములు అవుతారు. చివరిగా.. 'నెలసరి'పై అవగాహన అంటే.. కేవలం సానిటరీ ఉత్పత్తులను అందించడమే కాదు. అమ్మాయిల ఆత్మగౌరవాన్ని కాపాడటం. వారిలో ఆత్మవిశ్వాసాన్ని రగిలించడం. బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి.. ఒక తరాన్ని ప్రేరేపించడం.

# చెరిగిపోతుందా ఆ చరిత్ర?



హిమాలయ పర్వతాన్ని చూసినప్పుడు ప్రవరాఖ్యుని స్పందనను అల్లసాని పెద్దన 'అటజని కాంచె' పద్యంలో అద్భుతంగా వర్ణించారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూసినప్పుడు కూడా అదే అనుభూతి కలుగుతుంది. ఎందుకంటే, ఆయన వ్యక్తిత్వం హిమాలయ శిఖరం అంతటి మహోన్నతమైనది. తెలంగాణ ప్రజల మనసులో కేసీఆర్ స్థానం అత్యున్నతమైనది. అంతేకానీ, ఎవరో వచ్చి చెరిపేస్తాం.. చింపేస్తామంటే చెరిగిపోయేది కాదు కేసీఆర్ చరిత్ర. హిమాలయాల్లో మంచు నిత్యం కరుగుతూనే ఉంటుంది. అంతమాత్రాన హిమాలయ పర్వతం మాయమవుతుందా? అట్లాగే కేసీఆర్ ఆనవాళ్లు కూడా చెరిగిపోవు. చెరిపేస్తామంటూ కొందరు చెలరేగిపోతున్నారంటే అది వారి మూర?త్వమే. కేసీఆర్ అనేక పుస్తకాలు చదవడమే కాదు, ఆయనే స్వయంగా తెలంగాణ రాష్ట్రానికి ఓ పుస్తకం అయ్యారు. ఆయనపై వందలాది మంది కవులు, రచయితలు వేలకొద్దీ పుస్తకాలు రాశారు. ఆయన చేసిన మంచి పనుల మీదా పుస్తకాలు అచ్చయ్యాయి. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన విజన్‌ను ఎవరూ అందుకోలేరు. 'సన్ ఆఫ్ ది సాయిల్' అని గోసుల శ్రీనివాస్, 'తెలంగాణ వనమాలి' అని జూలూరు గౌరీశంకర్ వంటి రచయితలు రాసిన పుస్తకాలు తెలంగాణకు కేసీఆర్ సాధించిపెట్టిన కీర్తికి అంకితమిచ్చిన అతి చిన్న బహుమానాలు మాత్రమే. అంతేకాదు, తెలంగాణ బాగు కోసం కేసీఆర్ చేసిన కృషికి, సుపరిపాలనకు జ్వాలా నరసింహారావు అక్షర రూపమిచ్చారు. 'కేసీఆర్ ప్రగతి ప్రాంగణం' అని బొట్ల మహర్షి అద్భుతంగా వర్ణించారు. ఇక నెర్రెలిచ్చిన బీడులకు గోదావరి పరవళ్లు పెట్టిన తీరును శ్రీధర్‌రావు దేశ్‌పాండే 'కాళేశ్వరం ప్రాజెక్టు–తెలంగాణ ప్రగతి రథం' అంటూ ప్రపంచానికి చూపించారు. 'నాయకుడు.. ఒక సామాన్యుడి విజయ ప్రస్థానం' అంటూ మీడియా ఫ్యాక్టరీ ఆయనలోని నాయకత్వ లక్షణాలను, తెలంగాణ కోసం పోరాడిన విధానాన్ని అద్భుతంగా కండ్లకు కట్టింది. ఇవే కాదు, 'కేసీఆర్.. ది ఆర్ట్ ఆఫ్ పాలిటిక్స్' అంటూ చిమ్మని మనోహర్ ఒక అద్భుతాన్ని ఆవిష్కరించారు. వ్యక్తిగా, ఉద్యమకారుడిగా, వ్యూహకర్తగా, పాలనాదక్షుడిగా%ౌ% ఇలా కేసీఆర్‌లోని అన్ని కోణాలను కండ్లకు కట్టారు. కేసీఆర్‌పై పద్మశ్రీ శ్రీభాష్యం విజయసారథి సంస్కృతంలో పుస్తకం రాయడం విశేషం. కేసీఆర్ పేరిట ఇలా ఎన్నో, ఎన్నెన్నో పుస్తకాలు వచ్చాయి. కానీ, కేసీఆర్ పేరుందనే ఒకే ఒక్క కారణంతో బడి పిల్లలకు ఇవ్వాల్సిన లక్షల పుస్తకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చింపివేయడం ఆయన కురచ బుద్ధికి నిదర్శనం. ఆ ఒక్క పుస్తకంలో కొన్ని పేజీలు చింపినంత మాత్రాన కేసీఆర్ పేరు కనిపించకుండా పోతుందా? ఆ బడి పిల్లల మనసుల్లో, వారి అమ్మానాన్నల హృదయాల్లో కేసీఆర్ వేసిన ముద్ర చెరిగిపోతుందా? బాగైన బడుల్లో.. దేశానికే గుర్తింపు తెచ్చిపెట్టిన గురుకులాల్లో కేసీఆర్ కనిపించకుండా ఉంటారా? పుస్తకాలు అందరూ చదువుతారు. కానీ, పుస్తకాలు కొందరే రాస్తారు. కానీ, పుస్తకమయ్యే వారు చాలా అరుదుగా ఉంటారు. వారు లెక్కలేనన్ని పుస్తకాలకు రచనా వస్తువు అవుతారు. లక్షలాది మెదళ్లకు పదును పెడతారు. భావితరాలకు బాట వేసినవారవుతారు. చరిత్రకారులుగా.. చరిత్ర సృష్టించినవారిగా చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి అరుదైన, అద్భుతమైన మనీషి కేసీఆర్. కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి దీక్ష చేసినా.. సాన పట్టి తన మాటలను తూటాల్లా పేల్చినా.. అదంతా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, తెలంగాణ బాగు కోసమే. ఆయన ఎన్నడూ తుపాకీ పట్టలేదు. కానీ, తూటాల్లాంటి తన మాటలతో, మిస్సైల్‌ను మించిన శక్తివంతమైన తన మేధస్సుతో ఢిల్లీని గడగడలాడించారు. ఢిల్లీ గద్దెపై ఉన్నవారికి ముచ్చెమటలు పట్టించారు. కేసీఆర్ అంటే అందరిలాంటి రాజకీయ నాయకుడు కాదు. ఉద్యమం వేరు.. రాజకీయం వేరు అన్న స్పష్టతతో పనిచేసిన పరిపక్వత కలిగిన అధినాయకుడు. ఉద్యమంలో ఆగ్రహాన్ని చూపించారు. స్వరాష్ట్రం ఏర్పాటయ్యాక అంతకుమించిన ప్రణాళికతో, ఆలోచనతో అభివృద్ధిలో తెలంగాణను పరుగులు పెట్టించారు. అసలు సమస్య ఎక్కడ ఉంది? దానికి పరిష్కారం ఏమిటనేది ఆలోచించారు. అందుకే, అనతికాలంలోనే కరెంటు కష్టాలు తీర్చారు. నీళ్ల గోస లేకుండా చేశారు. అందుకే, తెలంగాణ పచ్చబడింది. ఏటికేడు వరి దిగుబడిలో కొత్త రికార్డులు సృష్టిస్తున్నది. కాంగ్రెస్ సర్కార్ వలె అధికారంలోకి వచ్చీరాగానే పక్క పార్టీల నేతలపై కేసీఆర్ దాడులు చేయించలేదు. అక్రమ కేసులు బనాయించలేదు. ఏకంగా తన ప్రభుత్వాన్నే కూల్చేందుకు ఆంధ్రా తొత్తులతో కలిసి కొందరు కుట్రలు చేసినా చట్ట ప్రకారమే నడుచుకున్నారు తప్ప.. ఎక్కడా కక్షసాధింపులకు పాల్పడలేదు. చిల్లర మాటలు మాట్లాడలేదు. ఎందుకంటే, ఆయన ఆలోచనంతా తెలంగాణ గురించే. కేసీఆర్ వ్యక్తిత్వం, ఆలోచన, తపన ఏమిటనేది వాళ్లు, వీళ్లు కాదు.. స్వయంగా మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన పుస్తకంలో ప్రస్తావించారు. కేసీఆర్‌కు, ఇతర నాయకులకు తేడా ఏమిటో స్పష్టంగా ఆ పుస్తకంలో రాశారు. గతంలో యూపీఏ కూటమిలో టీఆర్‌ఎస్ పార్టీ చేరిన విషయం తెలిసిందే. అదే సమయంలో జేఎంఎం కూడా యూపీఏలో ఉన్నది. శిబూసోరెన్‌కు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కానీ, తన పార్టీకి మరో మంత్రి పదవి ఇవ్వాలని ఆయన పట్టుబట్టారు. అదే సమయంలో ఏ శాఖ కావాలని కేసీఆర్‌ను ప్రణ బ్ అడిగారట. అప్పుడు ఆయన.. 'ప్రణబ్ జీ..! నా లక్ష్యం ఏమిటో మీకు తెలుసు. నాకు ప్రత్యేక తెలంగాణ కావాలి. ఏ శాఖను కేటాయించారనేది నాకు ముఖ్యం కాదు. మీరేది కేటాయించినా సమ్మతమే. కానీ, దయచేసి తెలంగాణ మాత్రం ఇవ్వండని కేసీఆర్ కోరారు' అని ప్రణబ్ తన పుస్తకం 1996–2012'లో ప్రస్తావించారు. ఇది కేసీఆర్ గొప్పతనానికి ఓ ప్రత్యక్ష ఉదాహరణ. ఉద్యమ జెండా ఎత్తిన నాటినుంచి నేటిదాకా.. ప్రతీ క్షణం, ప్రతీ రోజు తెలంగాణ బాగు కోసం, తెలంగాణ భవిత కోసం ఆలోచించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్. అందుకే రాష్ట్ర సాధన ఉద్యమాన్ని దేశ స్వాతంత్ర్య పోరాటం లాగా కార్యదీక్షతో చేశారు. రాష్ట్ర సాధన దీక్షబూని ఆమరణ దీక్షకు దిగారు. రాదనుకున్న రాష్ట్రాన్ని సాధించి చూపెట్టారు. జరగదనుకున్న అభివృద్ధిని చేసి చూపించారు. మొత్తంగా తెలంగాణను ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేశారు. భారత స్వాతంత్ర్యోద్యమం అనగానే గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, పటేల్, చంద్రశేఖర్ ఆజాద్, భగత్‌సింగ్ లాంటి మహనీయులు గుర్తుకువస్తారు. అలాగే తెలంగాణ అనగానే గుర్తొచ్చేవారిలో కేసీఆర్ ముందుంటారు. దీన్ని ఎవరూ మార్చలేరు.

# తలనొప్పి ఎక్కువ సార్లు వస్తుందా
# ఈ వ్యాధులు కావచ్చు జాగ్రత్త!




తలనొప్పే కదా అని ఎప్పుడూ తేలికగా తీసుకోకూడదు. తలనొప్పి మీకు ఎక్కువ సార్లు వస్తుందంటే ఖచ్చితంగా జాగ్రత్త పడాల్సిందే. తలనొప్పి ఎక్కువ సార్లు వస్తూ ఉంటే మాత్రం ఈ సమస్యల వల్లే అని తెలుసుకోండి. తలనొప్పి రావడం అనేది సర్వ సాధారణం. అప్పుడప్పుడు తలనొప్పి వస్తూ ఉంటుంది. తల నొప్పి కారణంగా ఎలాంటి పని మీద కూడా శ్రద్ధ ఉండదు. బ్రెయిన్ సరిగా పని చేయదు. ఏ పని మీద కూడా ధ్యాస ఉండదు. తలనొప్పి అప్పుడప్పుడు కాకుండా.. ఎక్కువగా వస్తూ ఉంటే మాత్రం ఖచ్చితంగా జాగ్రత్త పడాల్సిందే. తలనొప్పి రావడం అనేది సర్వ సాధారణం. అప్పుడప్పుడు తలనొప్పి వస్తూ ఉంటుంది. తల నొప్పి కారణంగా ఎలాంటి పని మీద కూడా శ్రద్ధ ఉండదు. బ్రెయిన్ సరిగా పని చేయదు. ఏ పని మీద కూడా ధ్యాస ఉండదు. తలనొప్పి అప్పుడప్పుడు కాకుండా.. ఎక్కువగా వస్తూ ఉంటే మాత్రం ఖచ్చితంగా జాగ్రత్త పడాల్సిందే

1 / 5

తొలనొప్పి రావడానికి చిన్న కారణాలను కూడా అస్సలు వదలకూడదు. తలనొప్పితో పాటు ఇతర లక్షణాలు ఉంటే మాత్రం ఏమాత్రం తేలికగా తీసుకోకూడదు. తలనొప్పి రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. తొలనొప్పి రావడానికి చిన్న కారణాలను కూడా అస్సలు వదలకూడదు. తలనొప్పితో పాటు ఇతర లక్షణాలు ఉంటే మాత్రం ఏమాత్రం తేలికగా తీసుకోకూడదు. తలనొప్పి రావడానికి అనేక కారణాలు ఉన్నాయి.

2 / 5

డీహైడ్రేషన్, ఆకలి, నిద్ర లేమి సమస్యలు, వర్క్ ప్రెజర్, ఆర్థిక సమస్యలు, ఒత్తిడి వంటివి అనేక కారణాల వల్ల తలనొప్పి వస్తుంది. నీళ్లు తక్కువగా తాగడం వల్ల డీహైడ్రేషన్‌కి గురై తలనొప్పి వస్తుంది. డీహైడ్రేషన్, ఆకలి, నిద్ర లేమి సమస్యలు, వర్క్ ప్రెజర్, ఆర్థిక సమస్యలు, ఒత్తిడి వంటివి అనేక కారణాల వల్ల తలనొప్పి వస్తుంది. నీళ్లు తక్కువగా తాగడం వల్ల డీహైడ్రేషన్‌కి గురై తలనొప్పి వస్తుంది.

3 / 5

హార్మోన్ల మార్పుల వల్ల కూడా తలనొప్పి వస్తుంది. వీటితో పాటు గర్భాధారణలో సమస్యలు ఉన్నప్పుడు కూడా తలనొప్పికి కారణం కావచ్చు. బ్రెయిన్ ట్యూమర్ వలన కూడా తలనొప్పి వస్తుంది. హార్మోన్ల మార్పుల వల్ల కూడా తలనొప్పి వస్తుంది. వీటితో పాటు గర్భాధారణలో సమస్యలు ఉన్నప్పుడు కూడా తలనొప్పికి కారణం కావచ్చు. బ్రెయిన్ ట్యూమర్ వలన కూడా తలనొప్పి వస్తుంది.

4 / 5

అంతే కాకుండా కళ్లలో, మెడల్లో ఉండే సమస్య వలన కూడా తలనొప్పి వస్తుంది. డయాబెటీస్, బీపీ సమస్యలు ఎక్కువగా ఉండటం వల్ల కూడా తలనొప్పి ఎటాక్ చేస్తుంది. కాబట్టి ఎక్కువ సార్లు తలనొప్పి వస్తూ ఉంటే మాత్రం ఖచ్చితంగా జాగ్రత్త పడాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా వైద్య నిపుణుల్ని సంప్రదించడం మేలు.) అంతే కాకుండా కళ్లలో, మెడల్లో ఉండే సమస్య వలన కూడా తలనొప్పి వస్తుంది. డయాబెటీస్, బీపీ సమస్యలు ఎక్కువగా ఉండటం వల్ల కూడా తలనొప్పి ఎటాక్ చేస్తుంది. కాబట్టి ఎక్కువ సార్లు తలనొప్పి వస్తూ ఉంటే మాత్రం ఖచ్చితంగా జాగ్రత్త పడాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నా వైద్య నిపుణుల్ని సంప్రదించడం మేలు.)

# మంత్రి ఆదేశాలు కాంగ్రెస్
# కార్యకర్తపై థర్డ్ డిగ్రీ

ప్రజాపాలనగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలతోపాటు మంత్రులకు, ఎమ్మెల్యేలకు నచ్చని కాంగ్రెస్ నాయకులపైనా పోలీసుల వేధింపులు కొనసాగుతున్నాయి. ఇటీవల వచ్చిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వరంగల్ జిల్లా అధికార పార్టీలో మరోసారి చిచ్చురేపాయి. వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోటీ చేసిన మంత్రి కొండా సురేఖ అనుచరుడు బత్తిని అఖిల్‌పై ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అనుచరుడు పరమేశ్వర్ మూడు వేల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. పరమేశ్వర్ గెలుపు సందర్భాన్ని వా ట్సాప్‌లో పోస్టు చేశారనే కారణంతో అధికార పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జూపల్లి వెంకటరత్నం అకారణంగా కాంగ్రెస్ కార్యకర్తలను అర్ధరాత్రి పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి కొట్టారని ఎమ్మెల్సీ సారయ్య వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝాకు ఫిర్యాదు చేశారు. యూత్ కాంగ్రెస్ ఎన్నిక ఫలితాలపై వాట్సాప్‌లో పోస్టు చేస్తే పోలీసులు కొట్టడం ఏమిటిని ప్రశ్నించారు. బాధితుడి పెండ్లి ఆదివారం ఉన్నదని చెప్పినా వినకుండా అర్ధరాత్రి అకారణంగా కొ ట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# తెలంగాణ తల్లికి అవమానం



నాడు తెలంగాణ ఉద్యమంపై, ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్‌రెడ్డి నేడు తెలంగాణ ఆనవాళ్లపై, అస్తిత్వంపై, ఆత్మగౌరవంపై కర్కశంగా దాడి చేస్తున్నారు. పేనుకు పెత్తనం ఇస్తే నెత్తంతా కొరిగిందన్నట్టున్నది ప్రస్తుతం తెలంగాణ పరిస్థితి. తెలంగాణ ఉద్యమ సమయంలో మేధావులు ఎంతో మేధోమథనం చేసి సిరి సంపదలకు నెలవైన తెలంగాణ నేలకు తల్లి రూపాన్నిచ్చారు. ఆ తల్లి మెడలో కనకంబు మణిహారం, ఓ చేతిలో జొన్న కంకి, మరో చేతిలో తెలంగాణ సాంస్కృతిక చిహ్నమైన బతుకమ్మ, నెత్తిన బంగారు కిరీటం పెట్టి మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా, రాజసం ఉట్టిపడేలా, చూస్తేనే చేతులెత్తి మొక్కేలా తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించారు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార అహంతో ప్రస్తుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని శక్తి హీనంగా, పేదరికం ఉట్టిపడేలా రూపొందించారు. పేద, మధ్యతరగతి, ధనిక వర్గాలనేవి దైవాధీనం. కానీ, మన తల్లి కలలో సైతం ఉన్నతంగానే ఉండాలని కోరుకుంటామన్న విషయాన్ని ఆయన మరిచారు. ఏ కొడుకైనా తన తల్లిని ఉన్నతంగా గౌరవంగా చూడాలనే కలలు గంటాడు. అందుకు తగ్గట్టుగా శ్రమ పడి తన తల్లికి ఆభరణాలు, పట్టువస్త్రాలు సమకూర్చుతాడు. కానీ, రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి అంటే పేదరికానికి చిహ్నంగా ఉండాలన్న తీరులో రూపొందించారు. మన దేశంలోని 130 కోట్ల భారతీయులు కొలిచే భరతమాత సైతం నెత్తిన కిరీటంతో, ఆభరణాలతో, చేతిలో త్రిశూలంతో నిండుగా అమ్మతనం ఉట్టిపడే ఆహార్యంతో దర్శనమిస్తుంది. తెలుగు తల్లి కూడా అలాంటి ఆహార్యంతో ఉంటుంది. సంపద, శక్తి, సంస్కృతి తొణికిసలాడుతూ దర్శనమిచ్చే తెలంగాణ తల్లిని ముఖ్యమంత్రి పదవి చేపట్టగానే దొరల తల్లి, ఉన్నత వర్గాల తల్లి అంటూ అత్యంత హేయంగా మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి తన అక్కసును వెళ్లగక్కారు. అన్నట్టుగానే ఇప్పుడు ఆ తల్లి రూపాన్ని మార్చేసి పైశాచికానందాన్ని పొందుతున్నారు. బాధ్యత గల ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్‌రెడ్డి తెలుసుకోవాల్సిన విషయం ఏమంటే తెలంగాణ సమాజం సిరిసంపదలను లక్ష్మీదేవిగా, శక్తిని ఆదిపరాశక్తి దుర్గామాతగా కొలుస్తుంది. తెలంగాణ తల్లి చేతిలో ఉండే బతుకమ్మ సబ్బండ వర్గాలు కలిసిమెలిసి జీవించాలన్న సాంస్కృతిక సందేశం ఇచ్చే చిహ్నం. అడవిలో సహజంగా పెరిగే తీరొక్క పూలను తెచ్చి మన ఆడబిడ్డలు అందమైన బతుకమ్మగా పేరుస్తారు. వాటన్నింటినీ ఒకచోట పేర్చి అందమైన బతుకమ్మకు రూపం పోస్తారు. అంతటి విశిష్టత గల బతుకమ్మను తెలంగాణ తల్లి చేతిలోంచి మాయం చేయడం తెలంగాణ అస్తిత్వాన్ని కనుమరుగు చేసే ప్రయత్నమనే చెప్పాలి. తల్లి ఏ రూపాన ఉన్నా తల్లే. కానీ, రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి ఒక చేతిలో వరి, మొక్కజొన్న పంటను పెట్టి, మరో చేతిని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల చిహ్నమైన హస్తం గుర్తుగా ప్రచారం కోసం ఉంచినట్టు రూపొందించారు. కొత్తగా కచేరీలో చేరిన వాడికి దీర్ఘాలు ఎక్కువ అన్నట్టు కాంగ్రెస్ ఆనవాళ్లను పదిలపర్చడం కోసం రేవంత్‌రెడ్డి పడుతున్న ఆరాటం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణ సంస్కృతిపై, ఆత్మగౌరవంపై రేవంత్‌రెడ్డి వరుసగా దాడులు చేస్తూనే ఉన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీకలైన కాకతీయ కళాతోరణాన్ని, హైదరాబాద్‌కు మకుటం లాంటి చార్మినార్‌ను తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి తొలగించేందుకు ప్రయత్నించి భంగపడ్డారు. ఉద్యమ సమయంలో మార్మోగిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి సమకూర్చిన సంగీతాన్ని మార్చారు. ఆ గేయం ఇప్పుడు సినీ పాట తరహాలో ఉన్నదని పలువురు మేధావులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం కోసం కేటాయించిన స్థలంలో రాష్ట్రంతో ఎలాంటి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అత్యంత హేయనీయం. పద్నాలుగేండ్లు అహరహం పోరాడి తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిన మహా మనీషి కేసీఆర్. అంతేకాదు, రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదేండ్లు పనిచేసి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రపథాన నిలిపిన మహనీయుడు. అలాంటి మహోన్నత వ్యక్తి ఆనవాళ్లు లేకుండా చేస్తానని తరచూ గొప్పలకు పోతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందుకోసం అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నాడు. అందులో భాగంగానే తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు అనేక తంటాలు పడుతూ అక్కసును వెళ్లగక్కుతున్నారు. ఆఖరికి తన అధికారాన్ని చాటుకోవడానికి అమ్మ రూపంపై కూడా దాడికి తెగబడుతున్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన తెలంగాణ రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తూ రేవంత్‌రెడ్డి తన కురచ బుద్ధిని ప్రదర్శిస్తున్నారు. తల్లి రూపాన్ని మార్చడమంటే అది తెలంగాణ అమరవీరులకు జరిగిన అవమానంగానే భావించాలి. ఇలాంటి చిల్లర చేష్టలతో రాష్ట్రాన్ని పాలిస్తే తెలంగాణ చరిత్రలో రేవంత్‌రెడ్డి సాంస్కృతిక విధ్వంసకారుడిగా మిగిలిపోవడం ఖాయం. నాలుగేండ్ల తర్వాత మళ్లీ తెలంగాణ బిడ్డల పేగుబంధమైన బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే మన తెలంగాణ తల్లిని మనం అంగరంగ వైభవంగా పునఃప్రతిష్ఠించుకోవాలని ప్రతినబూనుదాం. జై తెలంగాణ!!

# దూకుడు తగ్గించాల్సిందే!



ఈకాలం పిల్లల్లో దూకుడు స్వభావం పెరుగుతున్నది. పెంపకంలో లోపం, తల్లిదండ్రుల గారాబమే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. అయితే, వారిని అదుపులో పెట్టడానికి అరవడం, తిట్టడం, కొట్టడం చేస్తే.. మరీ మొండిగా తయారయ్యే ప్రమాదం ఉంది. అది వాళ్ల ఎదుగుదల మీదా ప్రభావం చూపుతుంది. కాబట్టి.. పిల్లల్లో దూకుడు స్వభావాన్ని తగ్గించాలంటే, వారిని కాస్త నెమ్మదిగానే దగ్గరికి తీసుకోవాలి. అదెలాగంటే..

**ప్రశాంతతే ప్రధానం:** కొందరు పిల్లల్లో కోపం, విసుగు, అసహనం ఎక్కువగా ఉంటాయి. అలాంటివారితో ఎలాంటి సందర్భాల్లోనైనా ప్రశాంతంగానే వ్యవహరించాలి. వారు ఏదైనా తప్పుచేస్తే.. అందరిముందూ కోప్పడకుండా ప్రశాంతంగా వారిని దగ్గరికి తీసుకోవాలి. మీ భావోద్వేగాలు నియంత్రణలోనే ఉన్నాయని పిల్లలకు తెలిసేలా వ్యవహరించాలి. అప్పుడే పరిస్థితి తీవ్రతరం కాకుండా ఉంటుంది.

**భావోద్వేగాలతో బంధం:** పిల్లల్లో ప్రతికూల భావోద్వేగాలు ఉన్నప్పుడే.. వారిలో దూకుడు, నిరాశ, కోపం అనేవి పెరుగుతాయి. అలాంటి సమయంలో కొందరు తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. కాబట్టి.. మీ పిల్లలు తీవ్రమైన భావోద్వేగాలకు గురైనప్పుడు వారికి మద్దతుగా నిలవాలి. వాళ్ల ఫీలింగ్స్‌ను అర్థం చేసుకోవాలి. వారి భావాలను నిర్భయంగా పంచుకోవడానికి కావాల్సిన వాతావరణాన్ని కల్పించాలి. ఏదైనా విషయంలో వారు కలత చెందినట్లు అనిపిస్తే.. వారు ప్రశాంతంగా మారడానికి తగిన సమయం ఇవ్వాలి. వారిని కాసేపు అలా ఒంటరిగా వదిలేయాలి.

**స్నేహ హస్తం:** పిల్లలతో కఠినంగా ఉండకుండా.. స్నేహితులుగా మెలగండి. వారితో సరదాగా సమయం గడపడం వల్ల పిల్లల మనసులో ఉండే సంకోచాలు దూరమైపోతాయి. స్కూల్ నుంచి రాగానే హోమ్‌వర్క్ చేయమంటూ విసిగించకుండా.. స్కూల్‌లో సమయాన్ని ఎలా గడిపారో తెలుసుకోండి. దాంతో వాళ్లు మీకు మరింత దగ్గరవుతారు.

**దృష్టిని మళ్లించాల్సిందే:** కొన్నిసార్లు పిల్లల దృష్టిని మళ్లించడం కూడా వారిని కూల్ చేస్తుంది. పిల్లలు దూకుడు స్వభావాన్ని మార్చుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటే.. వారికి సపోర్ట్ చేయాలి. ఇవన్నీ కాకుండా, పరిస్థితి మరీ చేయి దాటిపోతున్నట్లు అనిపిస్తే.. చైల్డ్ సైకాలజిస్ట్ లేదా థెరపిస్ట్‌ని కలవడం మంచిది.

# ఆడితే వెరీగుడ్.. ఆడకపోతే బ్యాడ్‌లక్!



అందం, మానసిక పరిపూర్ణత అలంకారాలుగా చేసుకున్న నటి రష్మిక మందన్నా. బాలీవుడ్‌లో ఆమె నటించిన, యానిమల్, చావా చిత్రాలు భారీ విజయాలను నమోదు చేయగా, సల్మాన్‌ఖాన్‌తో ఆమె నటించిన 'సికిందర్' సినిమా మాత్రం చేదు అనుభవాన్నే మిగిల్చింది. ఈ విషయంపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె స్పందించింది. 'జీవితంలో ఏదీ శాశ్వతం కాదు. ఈ రోజు ఉన్నట్టు రేపు ఉండదు. అదే జీవితం. మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా కుటుంబ సభ్యుల నుంచి, స్నేహితుల నుంచి మద్దతు లభిస్తున్నదీ అంటే.. ఇక మనకు మించిన అదృష్టవంతులు వేరొకరు లేరని అర్థం. నేను చేసే ఏ సినిమా విషయంలోనూ ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకోను. అది బాగా ఆడితే వెరీగుడ్. ఆడపోతే బ్యాడ్‌లక్..అంతే.' అని చెప్పుకొచ్చింది రష్మిక. ఇంకా చెబుతూ 'జీవితంలో కఠినమైన పాఠాలుండవ్. అన్నీ విలువైన పాఠాలే ఉంటాయి. మనం వాటిని తీసుకునే విధానంలోనే తేడా ఉంటుంది. ఈ సందర్భంగా అందరికీ నేనిచ్చే సలహా ఒక్కటే. ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ

# 'ఓదెల-2' మూవీ రివ్యూ



చివరగా: ఓదెల-2..
కొన్ని మెరుపులున్నాయ్ కానీ
రేటింగ్ - 2.5/5

నటీనటులు
తమన్నా భాటియా-వశిష్ఠ-హెబ్బా పటేల్-మురళీ శర్మ-శ్రీకాంత్ అయ్యంగార్- శరత్ లోహితశ్వ తదితరులు సంగీతం:
అజనీష్ లోక్ నాథ్ ఛాయాగ్రహణం
సౌందర్ రాజన్ నిర్మాత

డి.మధు దర్శకత్వం: అశోక్ తేజ కథ-మాటలు-స్క్రీన్ ప్లే-దర్శకత్వ పర్యవేక్షణ: సంపత్ నంది కరోనా కాలంలో ఓటీటీలో రిలీజైన సినిమా.. ఓదెల రైల్వే స్టేషన్. ఇప్పుడా చిత్రానికి సీక్వెల్ తీసి పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేసింది సంపత్ నంది అండ్ టీం. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ చిత్రానికి స్క్రిప్టు అందించడంతో పాటు దర్శకత్వ పర్యవేక్షణ కూడా చేశాడు సంపత్. తమన్నా-వశిష్ఠ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: ఓదెల అనే ఊర్లో పెళ్లికూతుళ్లను అనుభవించి ప్రాణాలు తీయడం అలవాటుగా మార్చుకున్న తిరుపతి (వశిష్ఠ)ను అతడి భార్య అయిన రాధ (హెబ్బా పటేల్) చంపేస్తుంది. తిరుపతి చేసిన ఘోరాలన్నీ తెలుసుకున్న ఊరి జనాలు.. అతడి పాడె మోయడానికి కూడా ముందుకు రారు. అంతేకాక మరణానంతరం అతడి ఆత్మకు శాంతి చేకూరకుండా సమాధి శిక్ష విధిస్తారు. దీంతో ఆత్మగా మారిన తిరుపతి ఓదెల మీద పగబడతాడు. ఈ క్రమంలోనే కొత్తగా పెళ్లయిన రెండు జంటల ప్రాణాలు తీస్తాడు తిరుపతి. ఈ ఘటనలతో ఊరిలో కల్లోలం మొదలవుతుంది. ఈ ఘోరాలను ఎలా ఆపాలో తెలియక అల్లాడిపోతున్న సమయంలో చిన్న వయసులోనే ఆ ఊరి నుంచి వెళ్లిపోయి నాగ సాధువుగా మారిన భైరవి (తమన్నా) గురించి తెలుస్తుంది. ఊరి వాళ్ల కష్టాలను తెలుసుకుని ఓదెలకు వచ్చిన భైరవికి ఎదురైన అనుభవాలేంటి? ఆమె తిరుపతి ఆత్మను ఆపగలిగిందా? ఓదెలకు ప్రశాంతత చేకూరిందా? ఈ ప్రశ్నలకు తెర మీదే సమాధానం తెలుసుకోవాలి. కథనం-విశ్లేషణ: విలన్ ప్రేతాత్మగా మారి.. తన ఆత్మకు శాంతి లేకుండా చేసిన ఊరి మీద పగ తీర్చుకోవాలనుకుంటాడు. అందులో భాగంగా ముందుగా ఒక శోభనం గదిలోకి అడుగు పెడతాడు. పెళ్లికూతురు జుట్టు పట్టుకుని లాగితే చర్మం మొత్తం ఊడి వచ్చి తలంతా రక్తసిక్తమవుతుంది. విలన్ నెక్స్ట్ టార్గెట్.. మళ్లీ శోభనం జంటే. ఈసారి సెటప్ మొక్కజొన్న తోటలో. అక్కడ పెళ్లికూతురి నోట్లోకి మొక్కజొన్న కండెను కొట్టి చంపుతాడు. నోట్లో మొక్కజొన్న కండెతో కాలిన శవాన్ని ఒకటికి నాలుగుసార్లు చూపించి మరీ సన్నివేశాన్ని ముగిస్తారు. ఇంకో సీన్లో ఓ చిన్న పాప.. కత్తి తీసుకుని కథానాయిక తల నరికి చేత్తో పట్టుకుని తీసుకెళ్తుంది. ఇక పతాక సన్నివేశాల్లో తమన్నాను విలన్ హింసించే సన్నివేశాన్నయితే మాటల్లో వర్ణించడం కష్టం. విలన్ పాత్ర మీద ప్రేక్షకుల్లో కసి పెంచడానికి ఇలాంటి సీన్లు పెట్టి ఉండొచ్చేమో కానీ.. లేడీ క్యారెక్టర్ల మీద ఇంత తీవ్ర స్థాయి హింసను చూసి తట్టుకోవడం మాత్రం అందరి వల్లా కాదు. ప్రస్తుత 'పాన్ ఇండియా' ట్రెండుకు తగ్గట్లు ఓవైపు దేవుడు.. దైవదూత పాత్రలను.. దేవుడి తత్వాన్ని గొప్పగా చూపించడానికి చేసిన ప్రయత్నిస్తూ.. ఇంకోవైపు ఇలాంటి ఇబ్బందికర సన్నివేశాలు పెట్టడంలో ఆంతర్యమేంటో అర్థం కాదు. రెంటికీ పొంతన కుదరక 'ఓదెల-2' మిశ్రమానుభూతిని కలిగిస్తుంది. దైవ భక్తి వెర్సస్ దుష్ట శక్తి.. ఇది సక్సెస్ ఫుల్ సినిమా ఫార్ములాల్లో ఒకటి. తెలుగు సినిమా ఆరంభం నుంచి ఈ నేపథ్యంలో వందల సినిమాలు వచ్చి ఉంటాయి. ఈ మధ్య పాన్ ఇండియా స్థాయిలోనూ ఈ తరహా చిత్రాల ఊపు పెరిగిన నేపథ్యంలో సంపత్ నంది అండ్ టీం కూడా అదే బాట పట్టింది. ఐతే 'ఓదెల-2'ను చూస్తుంటే.. కథ పరంగా చాలా సినిమాలను అనుకరిస్తున్నట్లు కనిపిస్తుందే తప్ప.. ఏదీ ఆర్గానిగ్గా.. కొత్తగా కనిపించదు. 'అరుంధతి'కి దీనికి సంబంధం లేదని మేకర్స్ చెప్పుకున్నారు కానీ.. ముఖ్య పాత్రలన్నింటిలో ఆ సినిమాతో పోలికలు కనిపిస్తాయి. వశిష్ఠ చేసిన తిరుపతి పాత్ర పశుపతి పాత్రకు రెప్లికాలా కనిపిస్తే.. తమన్నా క్యారెక్టర్ కొంతమేర అరుంధతిని గుర్తుకు తెస్తుంది. మురళీ శర్మ చేసిన పీరు సాయిబు క్యారెక్టర్.. డిట్టో షాయాజీ షిండే పాత్రలా అనిపిస్తుంది. ఇక ప్రేతాత్మగా మారిన విలన్ ఊరి మీద పగబట్టి ఒక్కొక్కరిని చంపుకుంటూ పోవడం.. ఎన్ని సినిమాల్లో చూశామో లెక్క లేదు. చిన్న సినిమా అయినా విజువల్స్ లో.. గ్రాఫిక్స్ లో భారీతనం చూపించడానికి ప్రయత్నించారు కానీ.. కొన్ని చోట్ల అవి శ్రుతి మించి.. కృత్రిమంగా తయారై ఈ కథలో సింక్ కాలేదనిపిస్తుంది. 'ఓదెల-2'లో కొన్ని ఆకర్షణలు.. ఆసక్తికర సన్నివేశాలు లేకపోలేదు. విలన్ పాత్రను బాగా డిజైన్ చేశారు. ఆరంభ సన్నివేశాలను బాగా తీర్చిదిద్దారు. చనిపోయిన విలన్ ఆత్మకు శాంతి చేకూరకుండా శిక్ష వేయడం.. అతను ఊరి మీద పగబట్టడం.. ఈ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు క్యూరియస్ గా అనిపిస్తాయి. ఆరంభంలో కథకు బలమైన పునాది పడేలా చేస్తాయి ఈ సన్నివేశాలు. విలన్ ప్రేతాత్మగా మారి ఊరి మీద పగ తీర్చుకోవడం మొదలు పెట్టే వరకు అంతా బాగానే అనిపిస్తుంది. కానీ తర్వాత మాత్రం సన్నివేశాలు రిపీటెడ్ గా అనిపిస్తాయి. కొత్తదనం ఏమీ లేకుండా.. మరీ పచ్చిగా.. తీవ్ర హింసాత్మకంగా సాగే సన్నివేశాలతో విరామ సమయానికి 'ఓదెల-2' మిక్స్డ్ ఫీలింగే ఇస్తుంది. తమన్నా పాత్ర పాత్ర ప్రవేశంతో మళ్లీ కథనం కొంత ఊపందుకున్నట్లు కనిపించినా.. తర్వాత మళ్లీ మామూలే. నాగసాధువు అయిన హీరోయిన్.. ప్రేతాత్మ అయిన విలన్ ఒకరికొకరు సవాళ్లు విసురుకున్న సన్నివేశంలో సంభాషణలు మరీ సుదీర్ఘంగా.. పేలవంగా సాగి ఆసక్తిని చంపేస్తాయి. హీరోయిన్-విలన్ మధ్య రసవత్తర పోరును ఆశిస్తే.. ఇలా నేనది చేస్తా.. నేనిది చేస్తా అంటూ నాన్ స్టాప్ డైలాగులు చెబుతూ సవాళ్లు విసురుకోవడం ఏంటో అర్థం కాదు. ఐతే చివరి 20 నిమిషాల్లో మాత్రం 'ఓదెల-2' తిరిగి ట్రాక్ ఎక్కింది. శివుడితో ముడిపడ్డ పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. విజువల్ ఎఫెక్ట్స్ మాయాజాలం కూడా బాగానే పని చేసింది. ట్రెండుకు తగ్గ 'డివైన్' క్లైమాక్స్ తో 'ఓదెల-2' మార్కులు కొట్టేస్తుంది. కొన్ని ఎపిసోడ్ల వరకు హై ఇచ్చినా.. ఓవరాల్ గా 'ఓదెల-2' ఓ మోస్తరుగా అనిపిస్తుందంతే. నటీనటులు: 'ఓదెల-2'లో బెస్ట్ పెర్ఫార్మర్ నిస్సందేహంగా.. విలన్ పాత్ర చేసిన వశిష్ఠనే. ఊరి జనాలను వణికించే పాత్రలో ప్రేక్షకులకు భయం గొలిపేలా నటించడంలో అతను విజయవంతం అయ్యాడు. తనకు వాయిస్ పెద్ద అసెట్. దాంతోనే చాలా వరకు భయపెట్టాడు. తన అవతారం.. నటన కూడా ప్లస్ అయ్యాయి. నాగసాధువు పాత్రలో తమన్నా బాగానే చేసింది. పాత్రకు తగ్గట్లు తన లుక్ బాగుంది. కొన్ని సన్నివేశాల్లో బ్లాంక్ ఫేస్ పెట్టడం ఇబ్బందికరంగా అనిపించినా.. కొన్ని సీన్లలో తమన్నా తన ప్రతిభను చాటుకుంది. హెబ్బా పటేల్ గురించి చెప్పడానికేమీ లేదు. కీలకమైన సన్నివేశాల్లో తన నటన తేలిపోయింది. డబ్బింగ్ ఆర్టిస్టుతో చెప్పించిన డైలాగులు వింటుంటే ఏడుస్తున్నట్లు అనిపిస్తే.. ఆమె హావభావాలు నవ్వుతున్నట్లు ఉండడం చిత్రం. మురళీ శర్మ పాత్ర అనుకున్న స్థాయిలో లేదు. ఆయన నటన కూడా మొక్కుబడిగా సాగింది. శ్రీకాంత్ అయ్యంగార్ తక్కువ సన్నివేశాల్లోనే తన ప్రత్యేకతను చాటాడు. మిగతా నటీనటులంతా మామూలే. సాంకేతిక వర్గం: టెక్నికల్ గా 'ఓదెల-2' ఓకే అనిపిస్తుంది. అజనీష్ లోక్ నాథ్ పాటలన్నీ స్పీడ్ బ్రేకర్లే కానీ.. నేపథ్య సంగీతం మాత్రం సినిమాలో ఇంటెన్సిటీని పెంచడంలో ముఖ్య పాత్ర పోషించింది. విలన్ సంబంధిత సన్నివేశాల్లో ఆర్ఆర్ మోత మోగిపోయింది. 'మంగళవారం' సినిమాను గుర్తుకు చేసేలా సాగిందీ అజనీష్ లోక్ నాథ్ స్కోర్. సౌందర్ రాజన్ ఛాయాగ్రహణం బాగుంది. విజువల్స్ లో మంచి క్వాలిటీ చూపించాడు. ఈ సినిమా స్థాయికి విజువల్ ఎఫెక్ట్స్ లోనూ బాగానే భారీతనం చూపించారు. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి ఎక్కువగానే ఉన్నాయి. ఈ సినిమాకు స్క్రిప్టు రాయడంతో పాటు దర్శకత్వ పర్యవేక్షణ కూడా చేసిన సంపత్ నంది కొన్ని చోట్ల

# సినిమాకు వెరైటీ టైటిల్?



వెరైటీ టైటిల్స్ రవితేజకు కొత్తేంకాదు. ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం, ఇడియట్, అమ్మానాన్న ఓ తమిళమ్మాయి, నేనింతే, ఔను వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు.. ఇలా చెప్పుకుంటూ పోతే వెరైటీ టైటిల్స్ చాలానే తగుల్తాయి. త్వరలో మరో విభిన్నమైన టైటిల్‌తో మాస్‌మహారాజా రాబోతున్నారని ఫిల్మ్‌నగర్ వర్గాల టాక్. ప్రస్తుతం రచయిత భాను భోగవరపు దర్శకత్వంలో ఆయన 'మాస్ జాతర' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది.జూలైలో సినిమాను విడుదల చేసేందుకు నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్యలు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలావుంటే ఈ సినిమా తర్వాత కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ ఓ సినిమా చేయనున్నారు. ఈ సినిమాకు 'అనార్కలి' అనే ఇంట్రస్టింగ్ టైటిల్‌ని ఖరారు

# 'భైరవం' మూవీ రివ్యూ నటీనటులు



బెల్లంకొండ శ్రీనివాస్-నారా రోహిత్-మంచు మనోజ్-అదితి శంకర్- ఆనంది-దివ్య పిళ్లై-సంపత్ రాజ్-శరత్ లోహితశ్వ-వెన్నెల కిషోర్-రాజా రవీంద్ర

అజయ్ తదితరులు సంగీతం:

శ్రీ చరణ్ పాకాల ఛాయాగ్రహణం:

హరి కె. వేదాంతం మాటలు:

సత్యర్షి-తూమ్ వెంకట్ నిర్మాత:

కేకే రాధామోహన్ స్క్రీన్ ప్లే-దర్శకత్వం:

విజయ్ కనకమేడల బెల్లంకొండ శ్రీనివాస్..నారా రోహిత్..మంచు మనోజ్.. .. ఈ ఈ ముగ్గురు యువ కథానాయకుల ఆసక్తికర కలయికలో తెరకెక్కిన చిత్రం.. భైరవం. కెరీర్లో గ్యాప్ వచ్చింది.. పైగా సరైన సక్సెస్ అందుకునీ చాలా కాలమైంది. ఈ స్థితిలో ఈ ముగ్గురూ కలిసి చేసిన 'భైరవం' ఆసక్తికర ప్రోమోలతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. 'నాంది' ఫేమ్ విజయ్ కనకమేడల రూపొందించిన ఈ చిత్రం ఈ రోజే థియేటర్లలోకి దిగింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: తూర్పు గోదావరి జిల్లాలో దేవీపురం అనే ఊర్లో వారాహి అమ్మవారి గుడికి సుదీర్ఘ చరిత్ర ఉంటుంది. ఎన్నో ఏళ్లుగా ఆ గుడి ధర్మకర్తగా ఉన్న పెద్దావిడ మనవడు గజపతి వర్మ (మంచు మనోజ్). అతడి అనుచరుడైన శీను ఒక అనాథ. గజపతి అంటే శీనుకు ప్రాణం. తనకోసం ఏమైనా చేస్తాడు. గజపతి, వరద (నారా రోహిత్) ప్రాణ స్నేహితులు. ఈ ముగ్గురు కలిసి మెలిసి సాగుతూ ఊరికి ఏ కష్టం రాకుండా చూసుకుంటూ ఉంటారు. ఐతే దేవాదాయ మంత్రి (శరత్ లోహితశ్వ) కన్ను ఆ గుడికి సంబంధించిన వెయ్యి కోట్ల విలువైన భూమి మీద పడుతుంది. ఒక సమస్యలో చిక్కుకున్న గజపతికి సాయం చేసే క్రమంలో అతడి ద్వారానే గుడి భూమిని సొంతం చేసుకోవాలని ప్లాన్ చేస్తాడు మంత్రి. దీని వల్ల గజపతి - వరద మధ్య గొడవ మొదలవుతుంది. ఆ గొడవ ఎక్కడిదాకా వెళ్ళింది... ఇందులో శీను పాత్ర ఏంటి.. చివరికి ఈ ముగ్గురి జీవితాలు ఎలాంటి మలుపు తిరిగాయి అన్నది మిగతా కథ. కథనం-విశ్లేషణ: ఓటీటీల పుణ్యమా అని అన్ని భాషల సినిమాలనూ అందరూ చూసేస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం రీమేక్స్ అన్నవి కత్తి మీద సాములా తయారయ్యాయి. ఒక సినిమా రీమేక్ అని తెలియగానే.. దాని విశేషాలన్నీ బయటికొచ్చేస్తున్నాయి. జనం ఒరిజినల్ చూసేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో చర్చలు పెట్టేస్తున్నారు. దీంతో కథ పరంగా ఎగ్జైట్మెంట్ ఉండట్లేదు. ఫలితాలు తేడా కొట్టేస్తున్నాయి. అయినా రీమేక్స్ ఏమీ ఆగిపోవట్లేదు. ఐతే మాతృకను ఉన్నదున్నట్లు తీయకుండా.. మార్పులు చేర్పులతో కొత్త లుక్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు ఫిలిం మేకర్స్. 'గబ్బర్ సింగ్'తో హరీష్ శంకర్ మొదలుపెట్టిన ఈ ట్రెండుని వేరే దర్శకులూ అందిపుచ్చుకుంటున్నారు. 'నాంది'తో తెలుగు ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన విజయ్ కనకమేడల కూడా 'గరుడన్' రీమేక్ 'భైరవం'తో అదే చేశాడు. మూల కథను అలాగే ఉంచి.. ట్రీట్మెంట్ అంతా మార్చేశాడు విజయ్. ఇమేజ్ ఉన్న హీరోలు తోడవడంతో వారికి తగ్గట్లు ఆయా పాత్రలకు హీరోయిజం జోడించడంతో పాటు యాక్షన్ ప్రధానంగా కథను నడిపించి దీన్నొక మాస్ మూవీలా మార్చాడు. మాతృకతో పోలిస్తే కథలో పట్టు కొంచెం తగ్గినట్లు అనిపించినా.. మాస్ ప్రేక్షకులకు నచ్చే అంశాలుండడంతో ఈ సినిమా ఆ వర్గం ప్రేక్షకులను బాగానే ఎంగేజ్ చేస్తుంది. తమిళంలో కమెడియన్ సూరి నటించిన సీరియస్ మూవీ.. గరుడన్. తన ఇమేజ్ కు తగ్గట్లే తన పాత్ర హీరోలా కాకుండా ఒక సహాయ పాత్రలా కనిపిస్తుంది. అతనే కాక మిగతా ముఖ్య పాత్రల్లో కూడా ఇమేజ్ లేని నటులే చేయడంతో ఫోకస్ అంతా కథ మీదే నడిచింది. ఐతే తెలుగులోకి వచ్చేసరికి శ్రీనివాస్ లాంటి మాస్ ఇమేజ్ ఉన్న నటుడు హీరో పాత్ర చేయడం.. మంచు మనోజ్,నారా రోహిత్ లు మరొక సమ ప్రాధాన్యత ఉన్న కీలక పాత్రలలో నటించడంతో వారి ఇమేజ్ లకు తగ్గట్లు.. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లు ఈ సినిమాకు 'మాస్' టచ్ ఇచ్చాడు దర్శకుడు. ముగ్గురు హీరోలు ఉండటం తో ఈ కథకు భారీతనం తోడైంది. యాక్షన్ బ్లాక్స్ ఒక లెవెల్లో తీశారు. ప్రస్తుతం 'డివైన్' ఎలిమెంట్స్ తీసుకుని వాటికి భారీతనం జోడించడం ట్రెండు. 'భైరవం'లో కూడా అదే చేశారు. 'కాంతార'ను గుర్తు చేసేలా హీరో పాత్రకు ఒక ప్రత్యేక లక్షణాన్ని జోడించి.. రెండు కీలకమైన ఎపిసోడ్లలో అతడితో తాండవం చేయించడం మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. డబ్బు మీద ఆశ ఎలాంటి బంధాన్నయినా దెబ్బ తీస్తుందనే కాన్సెప్ట్ తో తెరకెక్కిన కథ ఇది. ఆ పాయింటుని ముఖ్య పాత్రల ద్వారా బలంగానే చెప్పారు. 'గరుడన్'కు ఇచ్చిన మాస్ టచ్ బాగున్నా.. భారీతనం ఆకట్టుకున్నా.. మాతృకతో పోలిస్తే కథ పలుచనైపోవడం కొంత ప్రతికూలంగా మారింది. సినిమా అంతా అయ్యేసరికి యాక్షన్ ఘట్టాలు గుర్తుంటాయి.. కథ-పాత్రలు అంత బలమైన ముద్ర వేయవు. ఇందులో అసలు హీరోకు హీరోయిన్.. ఆమెతో లవ్ ట్రాక్ పెట్టాల్సిన అవసరమే కనిపించదు. కానీ బలవంతంగా ఒక ట్రాక్ ఇరికించడమే కాక.. శ్రీనివాస్ పక్కన అస్సలు సూట్ కాని అదితి శంకర్ ను పెట్టి.. సినిమాలో అస్సలు సింక్ కాని మాస్ పాటలకు ఇద్దరితో స్టెప్పులేయించారు. వెన్నెల కిషోర్ తో చేయించిన ప్రాస కామెడీ ఓకే అనిపిస్తుంది. వీటిని పక్కన పెడితే.. శ్రీనివాస్-నారా రోహిత్-మనోజ్ చేసిన మూడు ముఖ్య పాత్రలు.. వాటిలో ఆయా నటుల పెర్ఫామెన్స్ సినిమాను డ్రైవ్ చేశాయి. 'గరుడన్'లో సన్నివేశాలు సహజంగా సాగితే.. 'భైరవం'లో కొంచెం డ్రమటిగ్గా అనిపిస్తాయి. మన ప్రేక్షకుల అభిరుచి.. ముఖ్య పాత్రధారుల ఇమేజ్ ను దృష్టిలో ఉంచుకుని ప్రతిదీ భారీగా ఉండాలని చేసిన ప్రయత్నం వల్లే ఈ మార్పు కనిపిస్తుంది. తొలి గంటలో 'భైరవం' మామూలుగానే అనిపించినా.. ప్రి ఇంటర్వెల్ ఎపిసోడ్ నుంచి కథ మలుపు తిరుగుతుంది. మనోజ్ పాత్రలో కొత్త కోణం బయటికి రావడంతో కథ కూడా మలుపు తిరుగుతుంది. అక్కడి నుంచి దర్శకుడు రేసీ స్క్రీన్ ప్లేతో సినిమాను నడిపించాడు. ఇంటర్వెల్ ఎపిసోడ్ ఒక్కసారిగా ప్రేక్షకులను ఉలికిపాటుకు గురి చేస్తుంది. శ్రీనివాస్ పాత్రకు పూనకం వచ్చే సన్నివేశంతో మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తుంది. ద్వితీయార్ధంలో కథ మరింత రక్తి కడుతుంది. మలుపులు ఆకట్టుకుంటాయి. చివరి అరగంటలో ఎమోషన్ బాగా పండింది. పతాక సన్నివేశాలను భారీగా తీర్చిదిద్దారు. ఇంటర్వెల్ ఎపిసోడ్లో ఉండే ఎమోషన్నే క్లైమాక్సులో కూడా వర్కవుట్ చేశాడు దర్శకుడు. కథనం కొంచెం ఎగుడు దిగుడుగా సాగినా.. 'భైరవం'.. మాస్ ప్రేక్షకులను బాగానే ఎంగేజ్ చేస్తుంది. నటీనటులు: బెల్లంకొండ శ్రీనివాస్.. నారా రోహిత్..మంచు మనోజ్.. .. ఈ ముగ్గురికీ 'భైరవం'లో సమాన ప్రాధాన్యం ఉన్న పాత్రలే దక్కాయి. శ్రీనివాస్ క్యారెక్టర్, తన నటన మాస్ కు నచ్చేలా సాగాయి. తన బలమైన మాస్-యాక్షన్ సీన్లలో శ్రీనివాస్ ఇంపాక్ట్ చూపించాడు. ఇంటర్వెల్ ఎపిసోడ్లో పూనకంతో ఊగిపోయే సీన్లో.. అలాగే పతాక సన్నివేశాలో శ్రీనివాస్ బాగా చేశాడు. ఈ ఎపిసోడ్లలో పెర్ఫామెన్స్ స్టాండౌట్ గా నిలిచింది. నారా రోహిత్ తన మార్కు సటిల్ యాక్టింగ్ తో ఆకట్టుకున్నాడు. మిడిలేజ్డ్ క్యారెక్టర్ కు తగ్గ ఆహార్యంతో అతను కనిపించాడు. కెరీర్లో చాలా గ్యాప్ వచ్చినా రోహిత్ కాన్ఫిడెన్స్ ఏమి తగ్గలేదు. ఇలాంటి పెర్ఫామర్ ఎందుకు సినిమాలకు దూరంగా ఉన్నాడనిపిస్తుంది. నిజాయితీ పెద్దరికం ఉన్న పాత్రా తో రోహిత్ చాల పాజిటివ్ గా కనిపించారు . ఇక డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో మంచు మనోజ్ కూడా అదరగొట్టాడు. బేస్ వాయిస్ తో అతను చెప్పిన డైలాగ్స్ బాగానే పేలాయి. కొన్ని చోట్ల క్యారెక్టర్.. యాక్టింగ్ మరీ లౌడ్ అనిపించినా.. ఈ సినిమా పరిధిలో ఓకే. బెల్లంకొండకు జోడిగా నటించిన డైరెక్టర్ శంకర్ కూతురు అదితి తన పక్కనే కాక సినిమాలో ఏమాత్రం కుదరలేదు. తన స్క్రీన్ ప్రెజెన్స్, మేకప్ తేడా కొట్టాయి. తన ట్రాక్ కూడా మిస్ ఫైర్ అయింది. దివ్య పిళ్ళై.. ఆనంది తమ పాత్రల్లో బాగానే ఒదిగిపోయారు. జయసుధ.. సంపత్ రాజ్.. సహాయ పాత్రల్లో ఓకే అనిపించారు. విలన్ పాత్రల్లో శరత్ లోహితశ్వ.. అజయ్ బాగానే చేశారు. సాంకేతిక వర్గం: 'భైరవం'లో సాంకేతిక విభాగాల పనితీరు ఓకే. శ్రీ చరణ్ పాకాల పాటలు సాధారణంగానే అనిపించినా.. నేపథ్య సంగీతంతో అదరగొట్టాడు. యాక్షన్, ఎమోషనల్ ఎపిసోడ్లలో మంచి ఊపుతో సాగింది ఆర్ఆర్. హరి వేదాంతం ఛాయాగ్రహణం ఆకట్టుకుంటుంది. విజువల్ గా సినిమా బాగుంది. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. బాగా ఖర్చు పెట్టారు. తెరపై భారీతనం కనిపిస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్.. క్లైమాక్స్ ఎపిసోడ్లను భారీగా తీశారు. దర్శకుడు విజయ్ కనకమేడల.. తమిళంలో కథా ప్రాధాన్యంతో నడిచే 'గరుడన్'కు తెలుగులో మాస్-యాక్షన్ టచ్



ఇవ్వడానికి ప్రయత్నించాడు. ప్రస్తుత ట్రెండుకు తగ్గట్లు కొన్ని అంశాలను ఈ కథకు బాగానే అడాప్ట్ చేశాడు. యాక్షన్ ఎపిసోడ్లను బాగా తీసిన విజయ్.. కథనం మీద ఇంకొంచెం శ్రద్ధ పెట్టాల్సింది.

**చివరగా: భైరవం..**
**మాస్ కు కిక్కు రేటింగ్ - 2.5/5**